www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | గురువారం, అక్టోబర్1. 2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:207 | పేజీలు: 8 | వెల: రూ.5/-

ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాలు..

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఈ నెల 11 నుంచి 20 వరకు జరగనున్న దసరా మహోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారి ప్రసాదాన్ని అందించి, వేదాశీర్వచనం పలికారు.దసరా ఉత్సవాల ఏర్పాట్లపై చంద్రబాబు ఆరా తీశారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దుర్గగుడి ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

త్వరలోనే సిరిసిల్ల గడీని కూలుస్తాం

- దళితులపై మీకు ఎందుకింత చిన్నచూపు?
- అమెరికాలో పాత్రలు కడిగిన కేటీఆర్‌కు లక్షల కోట్లు ఎలా వచ్చాయి..
- అసెంబ్లీకి రావడానికి కేసీఆర్‌కు ఎందుకంత అహంకారం..

చేనేత కార్మికులు, వలస జీవులకు కాంగ్రెస్ అండ..

సిరిసిల్ల,సెప్టెంబర్30,(సామాన్యుడి అస్త్రం

సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవ ంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చే శారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో గ జ్వేల్ గడీని కూల్చుతామని చెప్పి చేసి చూపించామని, ఇప్పుడు సిరిసిల్ల గడీని కూడా నేలమట్టం చేద్దామని సిరిసిల్ల ప్రజలకు పిలు పునిచ్చారు.కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ.. 'పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ' అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తన విలువ ఏంటో ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారి అయ్యను అడిగితే తెలుస్తుందని అన్నారు.గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. సిరిసిల్ల గ డ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడిని భవిష్యత్తులో మంత్రిని చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్‌లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. తాను సీఎం అయిన త ర్వాత సీతక్క వంటి సామాన్యులకు మంత్రి పద వులు దక్కాయని



పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లే

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్ర జలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. టీవీలు, పేపర్లు, స్టార్ హోటళ్లు, ఫామ్‌హౌస్‌లు మాత్రమే సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్‌ను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెం డర్లు దక్కించుకుని కమీషన్లు తీసుకున్నారని, చివ రకు బతుకమ్మ చీరల తయారీలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు.

పేదలకు గరిష్ఠ ప్రయోజనం

- సంక్షేమ పథకాల కన్వర్జెన్స్‌తో పేదలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చాలని సీఎం ఆదేశం
- ప్రజాప్రతినిధులు, ఉద్యోగులకు ఐఐఎం, ఐఐటీల్లో శిక్షణ ఇచ్చే అంశంపై పరిశీలన

పాలనపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

- పీ4 కార్యక్రమం పర్యవేక్షణకు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థ ఏర్పాటు
- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని సూచన
- సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఏపీని ఆదర్శంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం

అమరావతి,సామాన్యుడి అస్త్రం



రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథ కాలను సమన్వయం చేయడం ద్వారా పే దలకు గరిష్ఠ ప్రయోజనం చేకూరేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు అధికారులను ఆదేశి ంచారు. పాలనలో నాణ్యత, పారదర్శక తను పెంపొందించేందుకు ప్రభుత్వ ఉ ద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఐఐఎం, ఐఐటీల వంటి ప్రతిష్ఠా త్మక సంస్థల్లో శిక్షణ ఇప్పించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన వెల్లడిం చారు.బుధవారం 'పేదల సేవలో – సం క్షేమ కార్యక్రమాల కన్వర్జెన్స్' అనే అం శంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికా రులతో ఆయన జూమ్ వేదికగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ప్ర స్తుతం ప్రతి పేద కుటుంబానికి సగటున 4 నుంచి 5 పథకాలు అందుతున్నా యని, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం వ ంటి పథకాలన్నింటినీ సమన్వయం చేసి లబ్ధిదారులకు మరింత అండగా నిలవా లని సూచించారు.

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి

- సీఎం రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవని స్పష్టీకరణ
- నేతలను కులం కోణంలో చూడకూడదని వ్యాఖ్య

జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలన్న మల్లు భట్టి

హైదరాబాద్,(సామాన్యుడి అస్త్రం)

వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయం టూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగు తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్య ంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆస క్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి సొంత గూ టికి రావాలని ఆయన పిలుపునిచ్చా రు. వారంతా పార్టీలోకి వస్తే అందరి కంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆ యన ఈ వ్యాఖ్యలు చేశారు.



తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

- సర్వదర్శనానికి 24 గంటల సమయం
- వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి బయటకు చేరిన క్యూలైన్లు
- మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.22 కోట్లు



తిరుమలసామాన్యుడి అస్త్రం

తిరుమల శ్రీవారి ఆలయంలో భ క్తుల రద్దీ కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో త రలివచ్చిన భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయాయి. క్యూలైన్లు కాంప్లె క్స్ వెలుపలి వరకు విస్తరించడంతో తిరుమల గిరులు భక్తజనసందోహ ంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని తల పిస్తున్నాయి.



ఎన్నికల ప్రక్రియ మొదలయ్యాక జోక్యం కుదరదు

టీజీ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల గుర్తుపై వివాదం

- తమకు నిచ్చెన గుర్తు కేటాయించడాన్ని సవాలు చేసిన మజ్దూర్ యూనియన్
- ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనందున జోక్యం చేసుకోలేమన్న హైకోర్టు
- సంబంధిత పిటిషన్‌ను కొట్టివేసిన జస్టిస్ శ్రీదేవి ధర్మాసనం

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) గుర్తింపు కార్మిక సం ఘం ఎన్నికల గుర్తు కేటాయింపు వివాదంలో జోక్యం చేసుకునేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఈ మేరకు దాఖలైన పిటిషన్‌ను న్యా యస్థానం మంగళవారం కొట్టి వేసింది.టీజీఆర్టీసీ యూనియన్ ఎన్నికల్లో గతంలో తమకు ఉన్న 'విల్లు-బాణం' గుర్తుకు బదులుగా 'నిచ్చెన' గుర్తును కేటాయించడాన్ని సవాలు చేస్తూ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థా మస్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దా ఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ పి. శ్రీదేవి నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైనందున, ఈ దశలో గుర్తుల కేటాయింపు వ్యవహార ంలో జోక్యం చేసుకోలేమని ధ ర్మాసనం స్పష్టం చేసింది.

ఎమ్మెల్సీ టికెట్లపై తీన్మార్ మల్లన్న ఫైర్

- రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్
- రెండు స్థానాలు రెడ్లకే ఇచ్చారని తీన్మార్ మల్లన్న విమర్శ
- రాష్ట్రంలో బీసీ వాదం లేదని నిరూపించే ప్రయత్నం జరుగుతోందని మండిపాటు




హైదరాబాద్,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

తెలంగాణలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థా నాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రక టించడం రాజకీయంగా వేడి పుట్టించింది. రెం డు సీట్లనూ రెడ్డి సామాజిక వర్గానికే కేటాయి ంచడంపై తెలంగాణ రాజ్య అధికార పార్టీ నే త, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆరోపణ లు చేశారు. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉ ందని, సీనియర్ నేత జానారెడ్డి నాటక మాడా రని సంచలన వ్యాఖ్యలు చేశారు.మహబూబ్ నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థా నానికి సామ రామ్మోహన్ రెడ్డిని, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి రామిరెడ్డి సర్వో త్తమ్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటి ంచింది. దీనిపై మల్లన్న మాట్లాడుతూ... ఈ నిర్ణయం తనకు ఆశ్చర్యం కలిగించలేదన్నా రు. "రెడ్ల పార్టీ రెడ్లకు కాకుండా బీసీలకు టికెట్లు ఇస్తేనే ఆశ్చర్యపడాలి" అని ఎద్దేవా చేశారు.

సెప్టెంబర్ 7న కలిన పరిస్థితిని ఎదుర్కొన్నా

యూట్యూబర్ రమా నందన

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం



'నందూస్ వరల్డ్' అనే యూట్యూ బ్ ఛానెల్ ద్వారా గుర్తింపు పొ ందిన రమా నందన పెట్టిన ఓ సో షల్ మీడియా పోస్ట్ ప్రస్తుతం వైర ల్ అవుతోంది. సెప్టెంబర్ 7వ తేదీన తన జీవితంలో ఒక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నానంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు చర్చ నీయాంశంగా మారాయి.

పసిడి ప్రియులకు ఊరట

కొనసాగుతున్న ధరల క్షీణత

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

భారత మార్కెట్‌లో పసిడి ధరలు వరుసగా రె ండో రోజూ తగ్గుముఖం పట్టాయి. గత రెం డు రోజుల్లోనే స్వచ్ఛమైన బంగారం ధర సు మారు రూ. 3,880 మేర క్షీణించడం గమనా ర్హం. అంతర్జాతీయ పరిణామాలు, దేశీయం గా డిమాండ్ మందగించడం వంటి కారణా లతో పసిడి ధరలపై ఒత్తిడి కొనసాగుతోంది.

మరో అంతర్జాతీయ సర్వీస్

- హైదరాబాద్ నుంచి తాష్కెంట్‌కు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం
- సెంట్రమ్ ఎయిర్ ఆధ్వర్యంలో వారానికి రెండుసార్లు నడవనున్న విమానాలు

హైదరాబాద్ (సామాన్యుడి అస్త్రం)

ఉజ్బెకిస్థాన్ రాజధాని తాష్కెంట్‌కు హైదరాబాద్ (శంషా బాద్) నుంచి నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమ య్యాయి. 'సెంట్రమ్ ఎయిర్' సంస్థ మంగళవారం నుంచి ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. వారానికి రెండుసార్లు ఈ సర్వీసులు నడవనున్నాయి.



2న హైదరాబాద్‌లో మాంసం దుకాణాలు బంద్

- జీహెచ్ఎంసీ పరిధిలో వర్తించనున్న అధికారిక ఆదేశాలు
- వధశాలలు, రిటైల్ మాంసం దుకాణాలపై పూర్తి నిషేధం

హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 2026 అక్టోబర్ 2న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొ రేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని మాంసం విక్ర యశాలలు, వధశాలలను మూసివేయాలని అధికారు



లు ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆదేశాల ప్ర కారం, జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న గొర్రెలు, మేకలు, పశువుల వధశాలలతో పాటు అన్ని రకాల రిటైల్ మా ంసం, బీఫ్ దుకాణాలను అక్టోబర్ 2న పూర్తిగా మూ సివేయాల్సి ఉంటుంది.

త్వరలోనే సిరిసిల్ల గడీని కూలుస్తాం

మొదటిపేజీ తరువాయి

అమెరికాలో పాత్రలు కడిగిన కేటీఆర్‌కు లక్షల కోట్లు ఎలా వచ్చాయి..

తెలంగాణ ఉద్యమాన్ని అడ్డుపెట్టుకుని కల్వకుంట్ల కుటుంబం వేల కోట్లు దోచుకుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2009 ఎన్నికల్లో కేవలం 172 ఓట్లతో గెలిచిన కేటీఆర్ ఆ తర్వాత అధికారాన్ని అడ్డుపెట్టుకుని లక్ష కోట్ల ఆస్తులు ఎలా కూడబెట్టారో సమాధానం చెప్పాలని నిలదీశారు. “దుబాయ్ పాస్‌పోర్టు బ్రోకర్ కొడుకుగా అమెరికాలో హోటళ్లలో పాత్రలు, బాత్‌రూమ్‌లు కడిగిన వ్యక్తికి ఇన్ని కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి?” అని ప్రశ్నించారు. కేటీఆర్ తన కుటుంబ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. జన్వాడ, శంకర్ పల్లి, మొయినాబాద్, ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లు, హైటెక్ సిటీలో హోటళ్లు, డెక్కన్ సెరాయ్, విదేశీ పెట్టుబడులు ఎక్కడివని డిమాండ్ చేశారు.

అసెంబ్లీకి రావడానికి కేసీఆర్‌కు ఎందుకంత అహంకారం..

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక దళితుడిని అసెంబ్లీ స్పీకర్‌గా నిలబెడితే, ఆయనను ‘అధ్యక్షా’ అని పిలవడం ఇష్టం లేకనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని సీఎం తీవ్ర విమర్శలు చేశారు. దళితులను అవమానించేలా వ్యాఖ్యలు చేస్తే కనీసం ఖండించలేని అహంకారం కేసీఆర్‌దని మండిపడ్డారు. ధైర్యముంటే కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, పదేళ్ల బీఆర్ఎస్ పాలన-రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై నేరుగా చర్చిద్దామని సవాల్ విసిరారు.

చేనేత కార్మికులు, వలస జీవులకు కాంగ్రెస్ అండ..



ఆరుసార్లు సిరిసిల్ల ప్రజలు కేటీఆర్‌ను గెలిపించినా నేతన్నల ఆత్మహత్యలు, గల్ఫ్ వలసలు ఎందుకు ఆగలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేనేత రంగానికి రూ. 2000 కోట్లు ఇస్తే, తమ ప్రజా ప్రభుత్వం కేవలం రెండున్నరేళ్లలోనే రూ. 1,730 కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. అలాగే గల్ఫ్ వలస కార్మికుల కోసం ప్రత్యేక విధానం తెచ్చి, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఆర్టీసీకి రూ. 12 వేల కోట్లు చెల్లించామని, బతుకమ్మ పండుగకు నాసిరకం పాలపిట్ట రంగు చీరలకు భిన్నంగా, నేతన్నలకు బకాయిలు చెల్లించి నాణ్యమైన చిలుకపచ్చ చీరలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

కేసీఆర్‌కు రేవంత్ దెబ్బేంటో తెలుసు..

‘పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ.. నీ అయ్య కేసీఆర్‌కు తెలుసు రేవంత్ రెడ్డి దెబ్బ’ అని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. గజ్వేల్ గడీపై గురిపెట్టి అక్కడ బీఆర్ఎస్‌ను ఓడించామని, త్వరలోనే సిరిసిల్ల గడీని కూడా కార్యకర్తలు ఫిరంగుల్లా పేల్చి నేలమట్టం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక పద్మశాలి బిడ్డను పెద్దల సభకు పంపాలని పిలుపునిచ్చారు. 2024 నుంచి 2034 వరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని, రాబోయే రోజుల్లో సిరిసిల్లలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆ అభ్యర్థికి మంత్రి పదవి ఇచ్చి నియోజకవర్గాన్ని తానే స్వయంగా దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

పేదలకు గరిష్ఠ ప్రయోజనం..

మొదటిపేజీ తరువాయి

పేదరికం, ఆర్థిక అసమానతలు లేని నియోజకవర్గాలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పని చేయాలని స్పష్టం చేశారు. పీ4 (ప్రజలు-ప్రభుత్వం-ప్రైవేటు భాగస్వామ్యం) మోడల్ అమలు తీరును నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తరహా వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల బంగారు కుటుంబాలకు మార్గదర్శకులు పీ4 కార్యక్రమం కింద చేయూతనిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.పాలనలో సాంకేతికతను జోడించడం ద్వారా పౌర సేవలను మరింత సులభతరం చేయవచ్చని సీఎం పేర్కొన్నారు. సేవలను సమర్థంగా అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో పాటు ప్రతి ఉద్యోగికి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కలెక్టర్లు, నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని, తమ ప్రభుత్వం పొలిటికల్ గవర్నెన్స్‌కే అత్యంత ప్రాధాన్యమిస్తుందని స్పష్టం చేశారు.డ్వాక్రా మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ‘స్వయం బ్రాండ్’ను ప్రోత్సహిస్తున్నామని, మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. పల్లె పండుగ-3.0 ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆస్తులు కల్పించబడతాయని, అభివృద్ధి పనుల్లో నాణ్యత, పారదర్శకత తప్పనిసరి అని ఆదేశించారు. ఏటా అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిల్లో ‘స్వచ్ఛాంధ్ర అవార్డులు’ ప్రదానం చేయనున్నట్లు ప్రకటించారు. ద్రవ్యోల్బణ భారం ప్రజలపై పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, రైతు బజార్లలో తక్కువ ధరకు ఉల్లిని అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఆదర్శంగా నిలపడమే తమ అంతిమ లక్ష్యమని, ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని సీఎం పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి

మొదటిపేజీ తరువాయి

దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు.ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి



పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

2న హైదరాబాద్‌లో మాంసం దుకాణాలు బంద్

మొదటిపేజీ తరువాయి

ఈ ఆదేశాల ప్రకారం, జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న గొర్రెలు, మేకలు, పశువుల వధశాలలతో పాటు అన్ని రకాల రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను అక్టోబర్ 2న పూర్తిగా మూసివేయాల్సి ఉంటుంది. జీహెచ్ఎంసీ చట్టం-1955లోని సెక్షన్ 533(బి) ప్రకారం, స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.ఈ నిబంధనలను కఠినంగా అమలు చేసేందుకు తమ సిబ్బందికి సహకరించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను జీహెచ్ఎంసీ కోరింది.


తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

మొదటిపేజీ తరువాయి

వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నిండి బయటకు చేరిన క్యూలైన్లు

మంగళవారం శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.22 కోట్లు

దర్శన టికెట్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం కోసం సుమారు 24 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షిస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు నిరంతరం సేవలందిస్తున్నారు. భక్తులకు అన్నప్రసాదం, మంచినీరు, పాలు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన వారికి వైద్య సదుపాయాలు కల్పిస్తున్నారు.మంగళవారం ఒక్కరోజే 77,082 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు టీటీడీ గణాంకాలు వెల్లడించాయి. వీరిలో 34,039 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా శ్రీవారి హుండీ ఆదాయం



రూ.4.22 కోట్లుగా నమోదైంది. భక్తుల రద్దీ దృష్ట్యా అందరూ సంయమనం పాటించి, క్షేత్రస్థాయి సిబ్బందికి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

మరో అంతర్జాతీయ సర్వీస్

మొదటిపేజీ తరువాయి

దక్షిణ భారతదేశం, మధ్య ఆసియాను కలిపే తొలి డైరెక్ట్ సర్వీస్ ఇదే

మొత్తం 27 అంతర్జాతీయ గమ్యస్థానాలకు చేరిన హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నెట్‌వర్క్

ఈ విమాన సర్వీసుల ప్రారంభ కార్యక్రమంలో జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రతినిధి కదిర్ కదిర్వన్, ఏరోఫ్లైమ్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ అభిషేక్ గోయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కదిర్ కదిర్వన్ మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం ఒక ప్రముఖ మెడికల్ టూరిజం కేంద్రంగా ఎదుగుతున్న తరుణంలో, ఈ కొత్త అంతర్జాతీయ సర్వీసులు ప్రయాణికులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు.తాష్కెంట్‌తో కలిపి హైదరాబాద్ విమానాశ్రయం నుంచి ప్రస్తుతం మొత్తం 27 అంతర్జాతీయ గమ్యస్థానాలకు విమాన సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక దేశీయంగా 74 నగరాలకు విమాన రాకపోకలు సాగుతున్నాయి. ఈ కొత్త మార్గం ద్వారా వాణిజ్య, పర్యాటక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని విమానాశ్రయ అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ 7న కఠిన పరిస్థితిని ఎదుర్కొన్నా

మొదటిపేజీ తరువాయి

విదేశాల్లో ఉద్యోగాలు, వీసాలు ఇప్పిస్తానని చెప్పి పలువురి నుంచి డబ్బులు వసూలు చేశారని రమా నందనపై ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఓ బాధితుడు యూకే ఉద్యోగం కోసం సుమారు రూ. 15 లక్షలు చెల్లించానని ఫిర్యాదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని ఇబ్రహీంపట్నం పోలీసులు లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. దీంతో సెప్టెంబర్ 7న హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆమెను గుర్తించి, ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు.పోలీసులు ఆమెను దాదాపు నాలుగు గంటల పాటు విచారించినట్లు సమాచారం. ప్రధానంగా ‘డెస్టినీ కన్సల్టెన్సీ’ వ్యవహారాలపైనే ప్రశ్నలు అడిగినట్లు తెలిసింది. అయితే, ఈ కన్సల్టెన్సీతో తనకు ఎలాంటి సంబంధం లేదని, దాని వ్యవహారాలన్నీ తన భర్త మధుకర్ చూసుకుంటారని నందన గతంలోనే తెలిపారు. తనపై, తన కుటుంబంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.

తాజా పోస్టులో కేసు వివరాలను ప్రస్తావించకుండా, “సెప్టెంబర్ 7న నేను నేలపై కాలుమోపినప్పుడు.. నా జీవితంలో ఓ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొన్నాను” అని మాత్రమే పేర్కొనడం గమనార్హం.

ఎమ్మెల్సీ టికెట్లపై తీన్మార్ మల్లన్న ఫైర్..



మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డిని, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి రామిరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని కాంగ్రెస్ అభ్యర్థులుగా ప్రకటించింది. దీనిపై మల్లన్న మాట్లాడుతూ... ఈ నిర్ణయం తనకు ఆశ్చర్యం కలిగించలేదన్నారు. “రెడ్ల పార్టీ రెడ్లకు కాకుండా బీసీలకు టికెట్లు ఇస్తేనే ఆశ్చర్యపడాలి” అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోని రెడ్లు ఓ నాటకమాడారని, ఈ కేటాయింపుల వెనుక జానారెడ్డితో పాటు మరో టీచర్ ఎమ్మెల్సీ, ఇంకో రెడ్డి నేత కుట్ర ఉందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు కేవలం ‘బలిపశువులు’ మాత్రమేనని మల్లన్న అభివర్ణించారు. పార్టీ గెలవడం కాదు, రెడ్లు గెలవాలన్నదే వారి లక్ష్యమని, దీని కోసం బీఆర్ఎస్‌లోని ఒక వ్యక్తితో రహస్య ఒప్పందం కూడా కుదిరిందని ఆరోపించారు. ఈ స్థానాల్లో కాంగ్రెస్‌కు గతంలో కనీసం డిపాజిట్లు కూడా దక్కలేదని, తాను గెలిచిన తర్వాతే అక్కడ ఆ పార్టీకి గుర్తింపు వచ్చిందని గుర్తుచేశారు.ఈ ఎన్నికలు రెడ్లు, వెలమలకు, బీసీలకు మధ్య జరుగుతున్న పోరాటంగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీ వాదం లేదని నిరూపించే ప్రయత్నం జరుగుతోందన్నారు. తమ తెలంగాణ రాజ్య అధికార పార్టీ తరపున రెండు స్థానాల్లోనూ బీసీ అభ్యర్థులను నిలబెట్టి గెలిపిస్తామని తీన్మార్ మల్లన్న ధీమా వ్యక్తం చేశారు. తన అభ్యర్థిత్వంపై త్వరలోనే స్పష్టత వస్తుందని తెలిపారు.

పసిడి ప్రియులకు ఊరట..

రెండో రోజూ కొనసాగిన బంగారం ధరల పతనం

రెండు రోజుల్లో సుమారు రూ.3,880 మేర తగ్గిన పసిడి


అంతర్జాతీయంగా డాలర్ బలపడటమే ధరల తగ్గుదలకు కారణం

తెలుగు రాష్ట్రాల్లో రూ.1,48,790 మార్కు వద్ద 24 క్యారెట్ల ధర

భారీగా దిగొచ్చిన వెండి ధర

బుధవారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్ గణాంకాల ప్రకారం, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,48,790 వద్ద కొనసాగుతోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,36,390గా ఉండగా, 18 క్యారెట్ల పసిడి ధర రూ. 1,11,590 వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం బాటలోనే వెండి ధరలు కూడా పయనిస్తున్నాయి

నా పాస్‌పోర్ట్‌ను మోదీ, అమిత్ షా అడ్డుకుంటున్నారా?: కేఏ పాల్



వాషింగ్టన్ నుంచి కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు
పాస్‌పోర్ట్ రెన్యువల్ ఆలస్యంపై మోదీ సర్కారుకు కేఏ పాల్ ప్రశ్న
తన నోరు విప్పితే ఇబ్బందులు తప్పవని హెచ్చరిక

హైదరాబాద్,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై సంచలన ఆరోపణలు చేశారు. తన పాస్‌పోర్ట్ రెన్యువల్ చేయవద్దని వారేమైనా ఆదేశాలు జారీ చేశారా? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. వాషింగ్టన్ డీసీలోని భారత రాయబార కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ముందు నిలబడి రికార్డ్ చేసిన ఒక వీడియోలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మూడు నెలల క్రితం పాస్‌పోర్ట్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్నా, ఇప్పటికీ రాకపోవడం షాక్‌కు గురిచేసిందని పాల్ తెలిపారు. మోదీ, అమిత్ షా తనకు మంచి మిత్రులని చెబుతూనే, ఈ జాప్యం వెనుక వారి ఆదేశాలు ఉన్నాయా? లేక విదేశాంగ మంత్రి జైశంకర్ ఏమైనా చెప్పారా? అని అనుమానం వ్యక్తం చేశారు. తాను భారత్‌కు వస్తున్నాననే కారణంతో గానీ, ఎఫ్‌సీఆర్ఏ సమస్యల వల్ల గానీ తన పాస్‌పోర్ట్‌ను అడ్డుకుంటున్నారా? అని ఆయన నిలదీశారు. 2024 ఎన్నికల ప్రచారం సందర్భంగా విజయనగరంలో తనపై నమోదైన కేసును కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆ ఘటనలో ఒక యువకుడు చనిపోతే, నిరసన చేస్తున్న వారిని తాను సముదాయించి పంపించానని, మంచి పని చేసినా తనపై కేసు పెట్టారని పాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కేసు ఇంకా కొట్టివేయలేదని, దాని కారణంగానే పాస్‌పోర్ట్ నిలిపివేశారా? అని ప్రశ్నించారు.ఈ 'చిన్న' విషయంపై తాను ఎక్కువగా మాట్లాడదలచుకోలేదని, తాను నోరు విప్పితే అనవసర సమస్యలు వస్తాయని మోదీ, అమిత్ షాలను హెచ్చరించారు. న్యాయపరమైన చర్యలు తీసుకునేలోపే తన పాస్‌పోర్ట్‌ను తిరిగి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆసియా క్రీడల్లో ఆర్చర్ చికితకు ఒకేరోజు రెండు స్వర్ణాలు.. సీఎం రేవంత్ రెడ్డి అభినందన

ఆసియా క్రీడల్లో తెలంగాణ ఆర్చర్ చికితకు రెండు స్వర్ణాలు
చికితను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారని ప్రశంస
ఈ విజయంతో 2028 ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన చికిత
పెద్దపల్లి జిల్లాకు చెందిన క్రీడాకారిణి చికిత

హైదరాబాద్,సెప్టెంబర్30,(సామాన్యుడి అస్త్రం

ఆసియా క్రీడల్లో ఒకే రోజు రెండు స్వర్ణ పతకాలు సాధించి సత్తా చాటిన తెలంగాణ ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితా రావును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. తన అద్భుత విజయంతో చికిత తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిందని, రాష్ట్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని కొనియాడారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేస్తూ, చికిత పట్టుదల, నిరంతర సాధన, దృఢ సంకల్పం యువ క్రీడాకారులకు ఎంతో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఆమె ప్రతిభను గుర్తించి వెన్నంటి నిలిచిన తల్లిదండ్రులకు, శిక్షణ ఇచ్చిన కోచ్‌లకు కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు.పెద్దపల్లి జిల్లాకు చెందిన చికిత.. ఆసియా క్రీడల్లో కాంపౌండ్ ఉమెన్స్ టీమ్, మిక్స్‌డ్ టీమ్ విభాగాల్లో స్వర్ణ పతకాలను కైవసం చేసుకుంది. ముఖ్యంగా, మిక్స్‌డ్ టీమ్‌లో తన భాగస్వామి సాహిల్ జాదవ్‌తో కలిసి సాధించిన ఈ విజయంతో ఆమె 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం విశేషం. ఈ విజయం తెలంగాణ క్రీడా రంగంలో నూతనోత్సాహాన్ని నింపింది.



ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తా

పథకాల ఫలాలను ప్రజలకు అందించే బాధ్యత ఉద్యోగులదే
సంజయ్, నేను విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చాం
పార్టీల సిద్ధాంతాలు వేరైనా ప్రజల కోసమే పనిచేయాలి
కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షలో సీఎం రేవంత్



కరీంనగర్, సెప్టెంబరు 30సామాన్యుడి అస్త్రం

: రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పనులు, నిధులను రాబట్టేందుకు దేశ ప్రధాని మోదీతోపాటు కేంద్ర మంత్రులను ఎన్నిసార్లయినా కలుస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కొందరు కావాలనే తనను విమర్శిస్తున్నారని, ఢిల్లీకి 70 సార్లు.. 78 సార్లు వెళ్లానని లెక్క పెడుతున్నారని తప్పుబట్టారు. సీఎంగా తనకు శషభిషలులేవని, అవసరమైనప్పుడు కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటామని స్పష్టం చేశారు. సమస్యల్ని పరిష్కరించుకునే ధోరణిలో తాము ముందుకు వెళ్తామని, ఈ క్రమంలోనే వాటిని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్తున్నామని తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో సమీకృత జిల్లా అధికారుల కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయా శాఖల జిల్లా అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులతో సీఎం సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ఏరియాలో రోడ్డు అవసరం కోసం తాను ప్రధాని మోదీతోపాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వల్లే 170 ఎకరాల భూమికి క్లియరెన్స్ వచ్చిందన్నారు. 1994 నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరకు ఇక్కడి ముఖ్యమంత్రులు ప్రయత్నించినా కాని పనిని.. తమ హయాంలో నెరవేర్చుకున్నామని తెలిపారు. దీనివల్ల కంటోన్మెంట్ నుంచి కరీంనగర్‌కు వచ్చే మార్గంలో సిటీ బయటి వరకు రూ.5 వేల కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద రన్‌వే కింద రోడ్డు నిర్మాణానికి కేంద్రం అనుమతినిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఏడాది లోపే కంటోన్మెంట్ ఏరియాలో రోడ్డును నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగిస్తామని చెప్పారు

గౌరెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి..

గౌరెల్లి రిజర్వాయర్ పనులు 98 శాతం పూర్తయ్యాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవలే సుప్రీంకోర్టు ఆదేశాలు వచ్చాయని, మిగతా పనులు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. కొన్ని ప్రాజెక్టులకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా.. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుంటే ఆ పనులు నిష్ఫలమేనన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, తాను విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చామని, పార్టీల పరంగా సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో తామంతా ప్రజల కోసమే పనిచేయాలని వ్యాఖ్యానించారు. పలు సమస్యలతో నిస్సహాయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన పేదలను అధికారులు తమ ఇంటి సభ్యుల మాదిరిగా ఆదరించి వారి ఇబ్బందిని తీర్చాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలు మొత్తంగా పరిష్కారం అయ్యాయని తాను చెప్పడంలేదని, ప్రజలకు సేవలందిస్తూనే ఉద్యోగుల ఇక్కట్లను తీర్చుకుందామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మంచి సేవలందిస్తేనే దేశంలో ప్రధానికైనా, రాష్ట్రంలో ముఖ్యమంత్రికైనా మంచి పేరు వస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ఏరియాలో రోడ్డు అవసరం కోసం తాను ప్రధాని మోదీతోపాటు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలవడం వల్లే 170 ఎకరాల భూమికి క్లియరెన్స్ వచ్చిందన్నారు. 1994 నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరకు ఇక్కడి ముఖ్యమంత్రులు ప్రయత్నించినా కాని పనిని.. తమ హయాంలో నెరవేర్చుకున్నామని తెలిపారు. దీనివల్ల కంటోన్మెంట్ నుంచి కరీంనగర్‌కు వచ్చే మార్గంలో సిటీ బయటి వరకు రూ.5 వేల కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద రన్‌వే కింద రోడ్డు నిర్మాణానికి కేంద్రం అనుమతినిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఏడాది లోపే కంటోన్మెంట్ ఏరియాలో రోడ్డును నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగిస్తామని చెప్పారు.

గౌరెల్లి రిజర్వాయర్ పనులు త్వరలోనే పూర్తి..

గౌరెల్లి రిజర్వాయర్ పనులు 98 శాతం పూర్తయ్యాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇటీవలే సుప్రీంకోర్టు ఆదేశాలు వచ్చాయని, మిగతా పనులు త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. కొన్ని ప్రాజెక్టులకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా.. కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుంటే ఆ పనులు నిష్ఫలమేనన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, తాను విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లోకి వచ్చామని, పార్టీల పరంగా సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు విషయంలో తామంతా ప్రజల కోసమే పనిచేయాలని వ్యాఖ్యానించారు. పలు సమస్యలతో నిస్సహాయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చిన పేదలను అధికారులు తమ ఇంటి సభ్యుల మాదిరిగా ఆదరించి వారి ఇబ్బందిని తీర్చాలని సూచించారు. ఉద్యోగుల సమస్యలు మొత్తంగా పరిష్కారం అయ్యాయని తాను చెప్పడంలేదని, ప్రజలకు సేవలందిస్తూనే ఉద్యోగుల ఇక్కట్లను తీర్చుకుందామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మంచి సేవలందిస్తేనే దేశంలో ప్రధానికైనా, రాష్ట్రంలో ముఖ్యమంత్రికైనా మంచి పేరు వస్తుందన్నారు.

ముస్లిం మతపెద్దల ప్రార్థనలకు సంజయ్ దూరం

కొత్త కలెక్టరేట్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రాకు బాధ్యతలు అప్పగించిన సమయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అయితే అప్పటివరకు సీఎం పక్కనే ఉన్న బండి సంజయ్.. ముస్లిం మతపెద్దలు వచ్చి ప్రార్థనలు చేసే సమయంలో అక్కడి నుంచి పక్కకు వెళ్లిపోయారు. వారి ప్రార్థనలు ముగిశాక సీఎం సహా మంత్రులు పిలవడంతో మళ్లీ వచ్చారు. అంతకుముందు సీఎం రాక కోసం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేచి ఉన్న సమయంలో బండి సంజయ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు మధ్య ఆసక్తికర సంభాషణ జరిగినట్లు తెలిసింది. సంజయ్‌కి శాలువా కప్పే సమయంలో తుమ్మల మాట్లాడుతూ, 'ఇది భద్రాది రాముడి చెంత నుంచి తెప్పించిన శాలువా' అంటూ చమత్కరించగా.. 'మేమంతా పేదోళ్లం. శివుడి భక్తులం. మీరంతా ఉన్నోళ్లు కదా.. అందుకే ఆ శాలువాను సీఎంకు కప్పండి' అంటూ సంజయ్ నవ్వుతూ సమాధానమిచ్చారు.

అమెరికా, సింగపూర్‌లలో కేటీఆర్ పెట్టుబడులు

ఆర్నెల్ల కిందటే వారి పేరుమీదికి మారాయి
ఇది అబద్ధమైతే నా పేరు మార్చుకుంటా
కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన ఆస్తులు, బంధువుల ఆస్తులపై శ్వేతపత్రం అడగాలి
దళితుడిని అధ్యక్షా అని పిలవాల్సి వస్తుందనే రెండున్నరేళ్లుగా కేసీఆర్ అసెంబ్లీకి రావట్లే
ఇక సిరిసిల్లపై గురి.. ఇక్కడ గెలిచే ఎమ్మెల్యేని మంత్రిని చేస్తాం..
సభలో సీఎం రేవంత్



హైదరాబాద్, సెప్టెంబరు 30 సామాన్యుడి అస్త్రం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అమెరికా, సింగపూర్‌లలో పెట్టుబడులు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హైటెక్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఉన్న మూడు దక్కన్ సెరాయ్ ఫైవ్‌స్టార్ హోటళ్లు, ఎట్ హోమ్ సర్వీస్ అపార్ట్‌మెంట్ కూడా కేటీఆర్‌వేనన్నారు. ఆంధ్రావాళ్ల పేరుమీద ఉన్న ఈ రూ.వేల కోట్ల విలువైన ఆస్తులు ఆరు నెలల కిందటే కేటీఆర్ పేరుమీదికి మారాయని తెలిపారు. మూడు దక్కన్ సెరాయ్ హోటళ్లు కేటీఆర్, ఆయన భార్య, అత్త పేరుమీద ఉన్నట్లు తాను నిరూపించలేకపోతే తన పేరు మార్చుకుంటానన్నారు. కేటీఆర్‌కు దమ్ముంటే ఆయన ఆస్తులతోపాటు కేసీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావు, ఆయన బంధువుల ఆస్తులపై శ్వేతపత్రం అడగాలని సవాల్ చేశారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు.'తండ్రీ కొడుకులం కలిసుండటానికి హైదరాబాద్‌లో యోగ్యమైన ఇల్లు లేక.. తన తండ్రి చెట్ల కింద, తాను నానక్‌రామ్‌గూడ రాళ్ల సందుల్లో బతుకుతున్నామన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నడు. అవలీలగా అబద్ధాలు చెబుతున్నడు. జన్వాడ, శంకర్‌పల్లి, మొయినాబాద్‌లలోని కేటీఆర్, ఆయన చెల్లెలు, ఆయన బావ ఫాంహౌస్‌లు, ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ సరిపోకపోతే.. హైటెక్ సిటీ పక్కన ఉన్న దక్కన్ సెరాయ్ హోటల్లో కలిసుండొచ్చు కదా?" అని రేవంత్ అన్నారు. కేటీఆర్‌కు ఉన్న మూడు దక్కన్ సెరాయ్ హోటళ్లలో.. ఒక్కో హోటల్లో 190 రూములు ఉన్నాయని, కేసీఆర్ కుటుంబంతోపాటు వారి జాతి మొత్తం వచ్చినా ఆ హోటల్లోని రూములు సరిపోతాయని వ్యాఖ్యానించారు. ఈ వివరాలను 'పార్ట్– 2'లో కూర్చోబెట్టి అడుగుదామనే అసెంబ్లీలో చెప్పలేదన్నారు

"కేటీఆర్‌కు వందల ఎకరాల భూములు, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌లో బంగళాలు ఉన్నాయి. అమెరికా, సింగపూర్‌లలో పెట్టుబడులూ ఉన్నాయి. ఒకనాటి దుబాయి పాస్‌పోర్ట్ బ్రోకర్ కొడుక్కి.. ఇన్ని వేల కోట్ల ఆస్తులు ఎట్ల వచ్చినయి? సిరిసిల్ల నుంచి దుబాయికి వెళ్లిన కార్మికుల బతుకులు ఎట్లున్నయి? సిరిసిల్ల ఓట్లు.. పచ్చనోట్లుగా మారి వేల కోట్ల విలువైన ఆస్తులు ఎట్ల వచ్చినవో ఒక్కసారి ఆలోచన చేయండి" అంటూ సిరిసిల్ల ప్రజల్ని ఉద్దేశించి రేవంత్ అన్నారు. కేటీఆర్‌ను భుజాన మోసిన ఈ ప్రాంత ప్రజల బతుకులు అట్లాగే ఉన్నాయని, చేనేత కార్మికుల బతుకులు చితికిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇస్తే.. ఇక్కడి నుంచి గెలిచిన బిడ్డ క్యాబినెట్లో మంత్రి అయి వస్తారని ప్రకటించారు. పెద్ద కొడుకులా తోడుండి కష్టాలు తీరుస్తారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పద్మశాలి నేతను గెలిపించి శాసనమండలికి పంపిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్, కేటీఆర్‌లకు గతమే తప్ప భవిష్యత్తు ఉండబోదని రేవంత్ జోస్యం చెప్పారు. సిరిసిల్లలో ఇక బీఆర్ఎస్ జెండా ఎగరబోదన్నారు. రాష్ట్రంలో 2034 వరకూ తమ ప్రజా పాలననే ప్రజలు అధికారంలో ఉంచుతారని ధీమా వ్యక్తం చేశారు.

దళితుడిని అధ్యక్షా అనాల్సి వస్తుందనే..5

దళితుడు స్పీకర్ స్థానంలో కూర్చుంటే కేసీఆర్ ఓర్వలేకపోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దళితుడిని అధ్యక్షా అనాల్సి వస్తుందనే గత రెండున్నరేళ్లుగా ఆయన అసెంబ్లీకే రావడంలేదన్నారు. అసెంబ్లీ ముందు స్పీకర్‌కు జరిగిన అవమానం అందరూ చూశారని, స్పీకర్‌ను పట్టుకుని అలా తిట్టడం హర్షించదగినదేనా? అని ప్రశ్నించారు. "అట్లెందుకు తిడతవు దొరా.. అంటూ ఎర్రవల్లి దగ్గర డప్పు కొట్టి అడిగితే.. పసుపు నీళ్లతో కడుగుతవా? దొర అహంకారమా నీకు?" అంటూ కేసీఆర్‌పై రేవంత్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని 20 శాతం దళితులు, పది శాతం గిరిజనులు ఈ అవమానాన్ని మర్చిపోలేరన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో కడిగించిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం నుంచి బహిష్కరించే దాకా ఈ దళిత సమాజం వదలబోదన్నారు.కుటుంబ పాలన, గడీల ముందర బాంచెన్ దొర బతుకులు కావాలా? లేక దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు అధికారం ఉండే ఇందిరమ్మ రాజ్యం కావాలా.. అన్నది ప్రజలే తేల్చుకోవాలన్నారు. రేవంత్‌రెడ్డి, మహ్మ?షగౌడ్‌ల జోడీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని రెండోసారి అధికారంలోకి తీసుకురానుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన విజయశాంతిని ఎమ్మెల్సీని చేసుకున్నామని, శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మను, చాకలి ఐలమ్మ మనుమరాలిని మహిళా కమిషన్ సభ్యులుగా నియమించుకున్నామని తెలిపారు.

డీఎస్పీ భీమ్‌రెడ్డి కేసులో కీలక మలుపు..
8 మందిపై బినామీ చట్టం కింద కేసులు

సస్పెండైన డీఎస్పీ భీమ్‌రెడ్డి అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం
ఏసీబీ దర్యాప్తుతో పాటు రంగంలోకి దిగిన ఆదాయపు పన్ను శాఖ
భీమ్‌రెడ్డి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై కేసులు నమోదు
దేశంలోనే తొలిసారిగా బినామీ చట్టం కింద ఈ తరహా కేసులు
ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా ఆస్తులను గుర్తించిన దర్యాప్తు సంస్థలు





హైదరాబాద్,సెప్టెంబర్30,సామాన్యుడి అస్త్రం

అక్రమాస్తుల కేసులో సస్పెండైన తెలంగాణ మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి వ్యవహారంలో దర్యాప్తు సంస్థలు దూకుడు పెంచాయి. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు కొనసాగుతుండగానే, తాజాగా ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కూడా రంగంలోకి దిగింది. భీమ్‌రెడ్డికి బినామీలుగా వ్యవహరించారని అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ఆస్తుల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడం సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ఈ చట్టం కింద ఇలాంటి కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి అని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ కేసులో దర్యాప్తు మరింత తీవ్రరూపం దాల్చింది.డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భీమ్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. జూన్ 27న కేసు నమోదైన తర్వాత తెలంగాణ, కర్ణాటకలోని 16 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.200 కోట్లకు పైగా విలువైన భూములు, ఇళ్లు, ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ ఆస్తుల గుర్తింపుతో కేసు తీవ్రత ఒక్కసారిగా పెరిగింది.ఏసీబీ దర్యాప్తులో కొన్ని ఆస్తులు ఇతరుల పేర్లతో ఉన్నట్లు తేలింది. వీటి వెనుక భీమ్‌రెడ్డి పెట్టుబడులు ఉన్నాయనే అనుమానంతో అధికారులు బినామీ కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఇందుకోసం కోర్టు నుంచి ప్రత్యేకంగా సెర్చ్ వారెంట్లు పొంది, భీమ్‌రెడ్డికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్ వెంకటేష్ సహా మొత్తం 8 మంది ఇళ్లలో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని పుప్పాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన ఈ తనిఖీల్లో కీలకమైన ఆస్తుల పత్రాలు, నగదు, బంగారంతో పాటు ఇతర ఆధారాలను స్వాధీనం చేసుకున్నారు.ఏసీబీ అందించిన సమాచారం ఆధారంగా ఐటీ శాఖ ఈ కేసులో కీలక అడుగు వేసింది. భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసింది. ఈ ఆస్తుల కొనుగోలుకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి? ఆస్తులకు అసలు యజమాని ఎవరు? వాటిని ప్రస్తుతం ఎవరు నియంత్రిస్తున్నారు? అనే కోణాల్లో ఐటీ అధికారులు లోతుగా విచారణ జరుపుతున్నారు. బినామీ చట్టం కింద కేసులు నమోదైన నేపథ్యంలో, దర్యాప్తులో ఆరోపణలు రుజువైతే సంబంధిత ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది.ఈ కేసులో సుమారు 57 రోజుల పాటు చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్న భీమ్‌రెడ్డి, సెప్టెంబర్ 1న బెయిల్‌పై విడుదలయ్యారు. అయినప్పటికీ, ఆయనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఏసీబీ ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువే రూ.200 కోట్లకు పైగా ఉండగా, బినామీ ఆస్తులు కూడా వెలుగులోకి వస్తే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఏసీబీ, ఐటీ శాఖలతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ కేసులో భీమ్‌రెడ్డితో పాటు ఆయన బినామీల చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోందని స్పష్టమవుతోంది.

వీఆర్కే డైట్ సృష్టికర్త వీరమాచనేని రామకృష్ణపై క్రిమినల్ కేసు



తప్పుడు సలహాతో ఆరోగ్యం విషమించిందని యువకుడి ఫిర్యాదు
టైప్-1 డయాబెటిస్ బాధితుడితో ఇన్సులిన్ మాన్పించినట్లు ఆరోపణ
రూ. 26,000 ఫీజు వసూలు చేసి మోసం చేశారని ఫిర్యాదులో వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

తెలుగు రాష్ట్రాల్లో 'వీఆర్కే డైట్' సృష్టికర్తగా సుపరిచితులైన వీరమాచనేని రామకృష్ణపై సైబరాబాద్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఆయన ఇచ్చిన తప్పుడు వైద్య సలహా కారణంగా తన ప్రాణాల మీదకు వచ్చిందని ఓ లా విద్యార్థి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళ్తే, నిర్మల్ జిల్లాకు చెందిన 30 ఏళ్ల కల్లెడ సాయికృష్ణ టైప్-1 డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. సోషల్ మీడియాలో వీరమాచనేని వీడియోలు చూసి, తన వ్యాధి నయమవుతుందని నమ్మి హైదరాబాద్‌లోని షేక్‌పేటలో ఉన్న వీఆర్కే హెల్త్ కేర్ సెంటర్‌ను సంప్రదించారు. అక్కడ వీరమాచనేని, ఆయన సహాయకుడు కోటేశ్వరరావు తనను ఇన్సులిన్ వాడకాన్ని ఆపేయాలని సూచించినట్లు సాయికృష్ణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందుకోసం వారు రూ. 26,000 ఫీజుగా వసూలు చేశారని తెలిపారు.వారి సలహా పాటించిన రెండు రోజులకే సాయికృష్ణ ఆరోగ్యం తీవ్రంగా విషమించింది. దీంతో కుటుంబ సభ్యులు అతన్ని సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించగా, డయాబెటిక్ కీటోఎసిడోసిస్‌తో పాటు తీవ్రమైన డీహైడ్రేషన్‌కు గురైనట్లు వైద్యులు నిర్ధారించారు. తాను మోసపోయానని గ్రహించిన సాయికృష్ణ, వీరమాచనేని, కోటేశ్వరరావుపై రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు చీటింగ్, ప్రాణాలకు హాని కలిగించడం, నేరపూరిత కుట్ర వంటి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు: అభ్యర్థులను ప్రకటించిన తెలంగాణ కాంగ్రెస్

సామ రామ్మోహన్ రెడ్డి, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి పేర్లు ఖరారు
ఇప్పటికే ప్రారంభమైన ఓటర్ల నమోదు ప్రక్రియ
అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలన్న కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబర్30,(సామాన్యుడి అస్త్రం



తెలంగాణలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థులను ప్రకటించింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ నియోజకవర్గానికి సామ రామ్మోహన్ రెడ్డిని, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానానికి రాంరెడ్డి సర్వోత్తం రెడ్డిని బరిలోకి దింపుతున్నట్లు మంగళవారం రాత్రి వెల్లడించింది.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ పేర్లను ఆమోదించారని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారని పార్టీ వర్గాలు తెలిపాయి. 2027 మార్చిలో ఖాళీ అవుతున్న ఈ రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.ఈ ఎన్నికల కోసం ఓటర్ల నమోదు ప్రక్రియ సోమవారం నుంచే ప్రారంభమైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. అర్హులైన పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సుదర్శన్ రెడ్డి కోరారు. నవంబర్ 1, 2026 నాటికి డిగ్రీ లేదా తత్సమాన డిప్లొమా పూర్తి చేసి కనీసం మూడేళ్లు దాటిన వారు ఓటు హక్కు నమోదుకు అర్హులు. గతంలో ఓటు హక్కు ఉన్నవారు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.మరోవైపు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సోమవారం హైదరాబాద్‌లో తన ఓటును నమోదు చేసుకున్నారు. అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 6 లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకమని, ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను, డిసెంబర్ 30న తుది జాబితాను ప్రచురించనున్నారు.

ఓటర్ల జాబితా సవరణ: తెలంగాణలో 48.88 లక్షల మందికి అర్హత



ఇప్పటివరకు 61 లక్షలకు పైగా విచారణలు పూర్తి చేసిన అధికారులు
అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలకు తుది గడువు
నవంబర్ 9న ఓటర్ల తుది జాబితా వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్30,(సామాన్యుడి అస్త్రం

తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఎస్ఆర్) ప్రక్రియలో భాగంగా, ఇప్పటివరకు 48,88,076 మందిని తుది జాబితాలో చేర్చేందుకు అర్హులుగా గుర్తించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఈ వివరాలను వెల్లడించిన ఆయన, ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోందని పేర్కొన్నారు.ఓటర్ల జాబితాలోని తప్పులు, ఇతర సాంకేతిక సమస్యల కారణంగా మొత్తం 92,88,180 నోటీసులు జారీ చేయగా, వాటిలో 88,52,173 నోటీసులను ఇప్పటికే ఓటర్లకు చేరవేసినట్లు ఆయన వివరించారు. ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ), సహాయ ఈఆర్ఓల పర్యవేక్షణలో ఇప్పటివరకు 61,87,444 విచారణలు పూర్తయ్యాయని, మరో 12,99,368 నోటీసులు ప్రస్తుతం జిల్లా ఎన్నికల అధికారుల పరిశీలనలో ఉన్నాయని సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.గత ఆగస్టు 17న ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వారిలో సుమారు 73.39 లక్షల మందిని ఏఎస్‌డీఎస్ (మరణించిన, చిరునామా మారిన, నకిలీ ఓటర్లు) కేటగిరీ కింద గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఓటర్ల జాబితాలో పారదర్శకతను పెంచేందుకు ఈ భారీ సవరణ ప్రక్రియను చేపట్టారు.ఈ క్రమంలోనే ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌లో మార్పులు చేశారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం, అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు అక్టోబర్ 7ను చివరి తేదీగా నిర్ణయించారు. వీటి పరిష్కార ప్రక్రియ నవంబర్ 5 వరకు కొనసాగుతుందని, అనంతరం నవంబర్ 9న ఓటర్ల తుది జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం నుంచి నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా స్పందించి, సంబంధిత పత్రాలతో విచారణకు హాజరుకావాలని సీఈఓ సూచించారు. విచారణకు హాజరుకాని పక్షంలో, వారి పేర్లను తుది జాబితాలో చేర్చడం సాధ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో ప్రతి 100 మందికి 70 వాహనాలు.. గత్యంతరం లేకే వాహనాలు కొంటున్నారు: జయప్రకాశ్ నారాయణ


హైదరాబాద్ ట్రాఫిక్‌పై లోక్‌సత్తా అధినేత జేపీ కీలక వ్యాఖ్యలు
ప్రపంచంలోని సంపన్న నగరాల కంటే హైదరాబాద్‌లోనే ప్రైవేట్ వాహనాలు ఎక్కువ
ప్రజా రవాణా వ్యవస్థ లోపభూయిష్టంగా ఉండటమే సమస్యకు కారణమని విశ్లేషణ
ఫస్ట్, లాస్ట్ మైల్ కనెక్టివిటీ లేకపోవడంతోనే ప్రజలు సొంత వాహనాలను వాడుతున్నారని వెల్లడి
ప్రతి 100 మందికి 70 వాహనాలు ఉండటం ఆందోళనకరమన్న జయప్రకాశ్ నారాయణ

హైదరాబాద్,సెప్టెంబర్30,(సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ తీవ్రమవుతున్న ట్రాఫిక్ రద్దీ, వాయు కాలుష్యంపై లోక్‌సత్తా పార్టీ అధినేత, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ కీలక విశ్లేషణ చేశారు. నగరంలో నాణ్యమైన ప్రజా రవాణా వ్యవస్థ అందుబాటులో లేకపోవడమే ఈ సమస్యకు మూల కారణమని ఆయన స్పష్టం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే నగరవాసులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోందని, ఇది ఆందోళన కలిగించే విషయమని అన్నారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచంలోని అనేక సంపన్న నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లోనే ప్రైవేట్ వాహనాల సాంద్రత ఎక్కువగా ఉందని జేపీ గణాంకాలతో సహా వివరించారు. "సింగపూర్‌లో ప్రతి 100 మందికి 11, షాంఘైలో 17, లండన్, న్యూయార్క్‌లలో 24 నుంచి 26 ప్రైవేట్ వాహనాలు మాత్రమే ఉన్నాయి. కానీ హైదరాబాద్‌లో ప్రతి 100 మందికి ఏకంగా 70 వాహనాలు ఉన్నాయి. లండన్, న్యూయార్క్ కంటే హైదరాబాద్ నగరం గొప్పదా? మరి ఎందుకిన్ని వాహనాలు? గతిలేక కొంటున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.ప్రజా రవాణా వ్యవస్థలోని లోపాలే ఈ దుస్థితికి కారణమని జేపీ విశ్లేషించారు. మెట్రో, బస్సులు సమయానికి అందుబాటులో లేకపోవడం, ఇంటి నుంచి స్టేషన్‌కు, స్టేషన్ నుంచి గమ్యస్థానానికి చేరుకోవడానికి సరైన 'ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీ' లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందన్నారు. ప్రయాణ దూరంలో ఇది 20% మాత్రమే ఉన్నప్పటికీ, సమయం 40%, ఖర్చు 60% ఇందుకే అవుతోందని ఆయన వివరించారు. "ఈ గొడవంతా ఎందుకులే అని చాలామంది సొంత కారు లేదా స్కూటర్‌లో వెళ్తున్నారు. అందుకే ట్రాఫిక్, కాలుష్యం రెండూ పెరుగుతున్నాయి" అని జేపీ పేర్కొన్నారు.హైదరాబాద్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రధాన రహదారులపై వాహనాలు కిక్కిరిసిపోవడం, సిగ్నళ్ల వద్ద నిరీక్షణ, ప్రయాణ సమయం పెరగడం వంటి సమస్యలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇది పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం: సీఎం చంద్రబాబు

విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ
రూ.28,112 కోట్ల విలువైన భూములపై హక్కులు కల్పించిన ప్రభుత్వం
పేదల ఆత్మగౌరవానికి ఇది పట్టాభిషేకం అని పేర్కొన్న సీఎం చంద్రబాబు
అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని తీవ్ర విమర్శలు
వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి నీళ్లు అందిస్తామని హామీ



గొడ్డలి పార్టీ అంటూ తీవ్ర విమర్శలు

అమరావతి,సెప్టెంబర్30,సామాన్యుడి అస్త్రం

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఆయన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. సోమవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'పేదలకు పట్టాభిషేకం' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు ఇప్పటికే పట్టాలు అందజేశాం. ఇప్పుడు విజయవాడలో 26,401 కుటుంబాలకు రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములపై పూర్తి హక్కులు కల్పిస్తున్నాం. ఇది పేదల ఆత్మగౌరవానికి మా ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం" అని పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 60 వేల కుటుంబాలకు రూ.52 వేల కోట్ల విలువైన భూములను అందించడాన్ని తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

గొడ్డలి పార్టీ అంటూ తీవ్ర విమర్శలు

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "2019-24 మధ్య పాలకులు ప్రతి ఇంట్లో ఆస్తుల వివాదాలు సృష్టించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజలను భయాందోళనకు గురిచేశారు. సర్వే రాళ్లపై తమ బొమ్మలు ముద్రించుకోవడం కోసం రూ.800 కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేశారు. ఇప్పుడు మేము రాజముద్రతో కూడిన వివాదరహిత పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నాం" అని వెల్లడించారు. పురాణాల్లో యజ్ఞాలకు రాక్షసులు అడ్డుపడినట్లు, తాము చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనికి గొడ్డలి పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు. అమరావతి నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాయడం, చెరకు తోటలను తగలబెట్టడం వంటి చర్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టి తమ ప్రభుత్వానికి రెండు కళ్లని చంద్రబాబు పునరుద్ఘాటించారు. "పట్టిసీమను అడ్డుకోవాలని చూసినా, పట్టుదలతో పూర్తి చేసి కృష్ణా డెల్టాకు నీరందించాం. వచ్చే ఏడాది నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీటిని సరఫరా చేస్తాం. అలాగే రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను మూడేళ్ల కాలంలో పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందని, కేంద్ర గణాంకాల ప్రకారం విమెన్ వర్క్ ఫోర్సులో విశాఖపట్నం, విజయవాడ నగరాలు దేశంలోనే అగ్రస్థానంలో నిలిచాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.పేదలందరికీ సొంత ఇల్లు, ఇంటి స్థలం, కుళాయి కనెక్షన్ అందించడమే కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని లబ్ధిదారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీలో సర్ గడువు పొడిగింపు..
అధికారులకు కీలక ఆదేశాలు



అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం
అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ
అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం
కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం

అమరావతి,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న పూర్తి కావాల్సి ఉండగా, తాజాగా మరో వారం పాటు గడువు పెంచడం గమనార్హం.కొత్త షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఈ గడువులోగా వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఈసీ ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న విచారణలు (హియరింగ్‌లు), ముఖ్యంగా నో-మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీ కేసులు, ఫారం 6, 7, 8 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో ఈ పొడిగింపు ఇచ్చినట్లు పేర్కొంది.కాగా, 2026 జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన విషయం తెలిసిందే. మారిన తేదీల వివరాలను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈసీ అధికారులను సూచించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మేఘాలయ వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా ఓటర్ల జాబితా సవరణ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది.

'బాబాయ్ హత్యతో అబ్బాయికే లాభం'..
జగన్ మౌనంపై మంత్రి నిమ్మల ప్రశ్నలు

వివేకా హత్యపై మంత్రి నిమ్మల తీవ్ర ఆరోపణలు
కేసులో కీలక వ్యక్తుల మరణాలపై ప్రశ్నలు
రూ.40 కోట్ల సుపారీ అంశాన్ని ప్రస్తావించిన మంత్రి
ఈడీ అటాచ్‌మెంట్‌ను ప్రస్తావించిన నిమ్మల
అజయ్ కల్లాం వాంగ్మూలాన్ని గుర్తుచేసిన మంత్రి

అమరావతి,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు సునీల్ యాదవ్ ఇచ్చిన వాంగ్మూలంపై మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు స్పందించడం లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రశ్నించారు. వివేకా హత్యతో అంతిమంగా లబ్ధి పొందింది జగన్, ఆయన కుటుంబ సభ్యులు, అవినాష్‌రెడ్డి అని సునీల్ యాదవ్ చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు.మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిమ్మల మాట్లాడారు. సునీల్ యాదవ్ కోర్టులో తనకు ప్రాణహాని ఉందని చెప్పినా తాడేపల్లి ప్యాలెస్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తనను కాకుండా అంతిమ లబ్ధిదారులైన జగన్, అవినాష్‌రెడ్డి కుటుంబ సభ్యులను విచారిస్తే అసలు విషయాలు బయటకు వస్తాయని సునీల్ చెప్పినట్లు తెలిపారు.వివేకా హత్య కేసుతో సంబంధం ఉన్న పలువురు కీలక వ్యక్తులు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడంపైనా మంత్రి ప్రశ్నలు లేవనెత్తారు. కసనూరు శ్రీనివాస్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, కువైట్ గంగాధర్‌రెడ్డి, డ్రైవర్ నారాయణ, వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మెన్ రంగయ్య తదితరుల మరణాలపై సమాధానాలు రావాల్సి ఉందన్నారు.హత్యకు రూ.40 కోట్ల సుపారీ ఇచ్చినట్లు వచ్చిన అంశాన్ని కూడా నిమ్మల ప్రస్తావించారు.

యువత మార్పు కోరుకుంటోంది



డీఎస్సీపై ఆరోపణలను కొట్టివేసిన లోకేశ్
అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏర్పాటు ప్రస్తావన
పెట్టుబడులకు 3ఎస్ విధానం అనుసరిస్తున్నామని వివరణ

అమరావతి,సెప్టెంబర్30,(సామాన్యుడి అస్త్రం

యువతకు ఉద్యోగాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాంక్లేవ్ సౌత్--2026లో సీనియర్ జర్నలిస్టు, ఇండియా టుడే కన్సల్టింగ్ ఎడిటర్ రాజ్‌దీప్ సర్దేశాయ్‌తో జరిగిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు.

యువతకు ఉద్యోగాలే తొలి లక్ష్యం

యువత తమను అడుగుతున్నది ఒక్కటేనని.. మరిన్ని ఉద్యోగాలు కల్పించాలని కోరుకుంటున్నారని లోకేశ్ చెప్పారు. అందుకే ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. విద్యా పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మారుస్తున్నామని, వివిధ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు పెంచుతున్నామని చెప్పారు.

జెన్-జీ మార్పు కోరుకుంటోంది

కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా యువతలో కొత్త మార్పు కనిపిస్తోందని లోకేశ్ అన్నారు. వ్యవస్థలో మార్పులు రావాలని కోరుకుంటున్న యువత ఒక వర్గంగా ముందుకు వస్తోందని చెప్పారు. యువతతో కలిసి సమస్యలకు పరిష్కారాలు వెతకడం తనకు ఉత్సాహాన్నిస్తోందన్నారు.

డీఎస్సీపై ఆరోపణలు.. సర్టిఫికెట్లపై క్లారిటీ

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ పరీక్షను పారదర్శకంగా నిర్వహించామని లోకేశ్ తెలిపారు. క్రీడా కోటాలో ఎంపికైన విద్యార్థులకు సంబంధించిన సర్టిఫికెట్లు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలే జారీ చేశారని చెప్పారు. ఈ అంశంపై కోర్టు, సీబీఐ దర్యాప్తు కోరినా.. కోర్టు ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.

అమరావతిలో 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్

క్వాంటమ్ టెక్నాలజీ ఊహ కాదని.. ఇది నెక్స్ట్ జనరేషన్ టెక్నాలజీ అని లోకేశ్ అన్నారు. తొలి 156 బిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. పరిశోధనలు, మెటీరియల్ సైన్స్, క్రయోజెనిక్ టెక్నాలజీ వంటి రంగాల్లో పని చేస్తూ క్వాంటమ్ ఎకోసిస్టమ్‌ను నిర్మించాలనుకుంటున్నామని చెప్పారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

విద్యా వ్యవస్థ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మారాలని లోకేశ్ అన్నారు. గత రెండేళ్లలో 16 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని తెలిపారు. ఏఐ నుంచి క్వాంటమ్ వరకు భవిష్యత్ టెక్నాలజీలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలకు కనీసం దశాబ్ద కాలం పడుతుందని పేర్కొన్నారు.

పెట్టుబడులకు '3ఎస్' మంత్రం

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే 3ఎస్ విధానాన్ని అనుసరిస్తున్నామని లోకేశ్ చెప్పారు. ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వడం, వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పెట్టుబడిదారులకు తెలియజేయడం, ప్రభుత్వాలు మారినా విధానాల్లో స్థిరత్వం ఉండేలా చూడటం తమ విధానమన్నారు. వ్యవసాయం నుంచి క్వాంటమ్ వరకు 23 క్లస్టర్లలో పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

మహిళలకు ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం: చంద్రబాబు

విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం
120 ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపిన సీఎం
రాష్ట్రవ్యాప్తంగా 26,401 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

అమరావతి,సెప్టెంబర్30,సామాన్యుడి అస్త్రం

తమ ప్రభుత్వం 120 ఏళ్ల నాటి ఇళ్ల స్థలాల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలోని మకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సొంత ఇల్లు అనేది పేదల జీవితకాల స్వప్నమని, దీని కోసం 40 నుంచి 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారు ఎందరో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 26,401 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లాలో లబ్ధిదారులకు సగటున 130 గజాల స్థలానికి పట్టాలు అందించినట్లు చెప్పారు. ఇది పేదల ఆత్మగౌరవానికి కట్టబెట్టిన పట్టాభిషేకమని, వారి చిరకాల వాంఛను నెరవేర్చామని పేర్కొన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో డబుల్ ఇంజన్ సర్కార్ ఇప్పుడు జెట్ స్పీడ్‌తో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని చంద్రబాబు అన్నారు. లబ్ధిదారులు ఈ ఆస్తిని అమ్ముకోవద్దని, భవిష్యత్ కోసం కాపాడుకోవాలని సూచించారు.

వారణాసిలో తుది దశకు చరిత్రాత్మక రోప్ వే పనులు.. నిర్మాణంలో హైదరాబాద్ సంస్థ విశ్వసముద్ర ప్రతిభ!

వారణాసిలో దేశపు తొలి అర్బన్ రోప్‌వే ప్రాజెక్ట్ తుది దశకు
హైదరాబాద్‌కు చెందిన విశ్వసముద్ర ఇంజినీరింగ్ సంస్థ కీలక నిర్మాణం
దేవ దీపావళికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యం
45 నిమిషాలకు పైగా పట్టే ప్రయాణ సమయం కేవలం 15 నిమిషాలకు తగ్గింపు
రూ.800 కోట్ల వ్యయంతో 3.85 కిలోమీటర్ల పొడవైన కారిడార్



హైదరాబాద్,సెప్టెంబర్30,సామాన్యుడి అస్త్రం

భారతదేశ పట్టణ/నగర రవాణా చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ, ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసిలో నిర్మిస్తున్న దేశపు మొట్టమొదటి అర్బన్ రోప్‌వే ప్రాజెక్ట్ పనులు తుది ఘట్టానికి చేరుకున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును హైదరాబాద్‌కు చెందిన విశ్వసముద్ర ఇంజినీరింగ్ సంస్థ నిర్మిస్తుండటం విశేషం. ప్రస్తుతం ట్రయల్ రన్ విజయవంతంగా కొనసాగుతుండగా, ఈ ఏడాది నవంబర్ 24న దీపావళి పర్వదినం నాటికి దీనిని పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నేపథ్యంలో, ఉత్తరప్రదేశ్ ప్రణాళికా కార్యదర్శి రాజ్ శేఖర్, జిల్లా మేజిస్ట్రేట్ సత్యేంద్ర కుమార్‌తో కలిసి సోమవారం పనుల పురోగతిని సమీక్షించారు.ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే కాశీ నగరంలో ఏళ్ల తరబడి యాత్రికులను, స్థానికులను వేధిస్తున్న తీవ్రమైన ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. సుమారు రూ.800 కోట్ల భారీ వ్యయంతో నేషనల్ హైవే లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ (నీమా) ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. 2023 మార్చిలో ప్రధాని నరేంద్ర మోదీ దీనికి శంకుస్థాపన చేశారు. మొత్తం 3.85 కిలోమీటర్ల పొడవున్న ఈ రోప్‌వే కారిడార్, వారణాసి కంటోన్మెంట్ రైల్వే స్టేషన్‌ను, కాశీ విశ్వనాథుని ఆలయానికి సమీపంలో ఉండే గోదౌలియా చౌక్‌తో అనుసంధానిస్తుంది. ప్రస్తుతం రోడ్డు మార్గంలో 45 నిమిషాలకు పైగా పట్టే ఈ ప్రయాణం, రోప్‌వే ద్వారా కేవలం 15 నిమిషాలకు తగ్గిపోనుంది.

ప్రయాణం వేగంగా.. ఛార్జీలు తక్కువగా

ఈ రోప్‌వే వ్యవస్థలో 10 మంది కూర్చునే సామర్థ్యం ఉన్న అత్యాధునిక గొండోలా క్యాబిన్‌లను ఉపయోగిస్తున్నారు. ఇవి భూమికి 45 నుంచి 50 మీటర్ల ఎత్తులో ప్రయాణిస్తాయి. ప్రతి రెండు నిమిషాలకు ఒక క్యాబిన్ అందుబాటులో ఉంటూ, రోజుకు లక్ష మంది వరకు ప్రయాణించేలా వ్యవస్థను తీర్చిదిద్దారు. ఈ మార్గంలో కాశీ విద్యాపీఠ్, రథయాత్ర, గిర్జాగార్ (టెక్నికల్ స్టేషన్) సహా మొత్తం ఐదు స్టేషన్లు ఉంటాయి. ప్రయాణ ఛార్జీలను కూడా సామాన్యులకు అందుబాటులో ఉండేలా నిర్ణయించారు. ఒక్కో స్టేషన్‌కు రూ.10 చొప్పున, పూర్తి ప్రయాణానికి రూ.50గా ఛార్జీ ఉంటుంది. 'కాశీ స్మార్ట్ పాస్' ఉన్నవారికి 20% వరకు రాయితీ లభిస్తుంది. ఈ ప్రాజెక్ట్ కేవలం రవాణా సౌకర్యమే కాకుండా, పర్యావరణహిత ప్రయాణ అనుభూతిని అందిస్తూ వారణాసి పర్యాటక రంగానికి మరింత ఊపునిస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. బొలీవియా, మెక్సికో సిటీ తర్వాత ప్రజా రవాణా కోసం నిర్మించిన ప్రపంచంలోని మూడో అతిపెద్ద అర్బన్ రోప్‌వేగా ఇది గుర్తింపు పొందనుంది.

కీలక నిర్మాణంలో విశ్వసముద్ర ఇంజినీరింగ్

అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యంత క్లిష్టమైన ఈ ప్రాజెక్టు నిర్మాణంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న విశ్వసముద్ర ఇంజినీరింగ్ సంస్థ కీలక పాత్ర పోషించడం తెలుగువారికి గర్వకారణంగా నిలుస్తోంది. స్విట్జర్లాండ్‌కు చెందిన బార్తోలెట్ సంస్థతో కలిసి విశ్వసముద్ర ఈ పనులు చేపట్టింది. అత్యంత రద్దీగా, ఇరుకుగా ఉండే వీధులపై నుంచి టవర్లను నిర్మించడం, స్టేషన్లను ఏర్పాటు చేయడం వంటి సవాలుతో కూడిన పనులను తమ ఇంజినీరింగ్ నైపుణ్యంతో విజయవంతంగా పూర్తి చేసింది. దేశంలోనే తొలి అర్బన్ రోప్‌వే నిర్మాణంలో ఒక తెలుగు సంస్థ భాగస్వామి కావడం జాతీయ స్థాయిలో మన సత్తాను చాటుతోంది. స్విట్జర్లాండ్ రాయబారి మాయా టిస్సాఫీ ప్రాజెక్టు పనులను పరిశీలించి, నిర్మాణ నాణ్యతపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేయడం విశ్వసముద్ర పనితనానికి నిదర్శనం.

'మహాత్మా గాంధీ' పేరుతో ఫోన్ కాల్స్?.. ఇది కొత్త రకం సైబర్ మోసం!



గాంధీ జయంతికి ముందు 'మహాత్మా గాంధీ' పేరుతో అనుమానాస్పద కాల్స్
ట్రూకాలర్ వంటి యాప్స్‌లో యూజర్లు సేవ్ చేసిన పేర్లే కనిపిస్తాయని వెల్లడి
ఇది వాయిస్ 'ఫిషింగ్' స్కామ్‌లో భాగమని నిపుణుల హెచ్చరిక
అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచన
మోసపూరిత నంబర్లను 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్30,సామాన్యుడి అస్త్రం

గాంధీ జయంతి 2026 సమీపిస్తున్న తరుణంలో దేశవ్యాప్తంగా పలువురు మొబైల్ వినియోగదారులకు ఓ విచిత్రమైన అనుభవం ఎదురవుతోంది. వారి ఫోన్లకు కాల్స్ వస్తుండగా, కాలర్ ఐడీలో 'మహాత్మా గాంధీ' అని పేరు కనిపిస్తుండటంతో చాలామంది ఆశ్చర్యపోతున్నారు. అయితే, ఇది సైబర్ నేరగాళ్లు పన్నిన కొత్త రకం మోసం కావచ్చని, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి కాల్స్ వెనుక ఉన్న అసలు కారణాలను, వాటి నుంచి ఎలా సురక్షితంగా ఉండాలో తెలుసుకోవడం చాలా అవసరం.

కాలర్ ఐడీలో ప్రముఖుల పేర్లు ఎలా కనిపిస్తాయి?

'ట్రూకాలర్' వంటి కాలర్ ఐడెంటిఫికేషన్ యాప్‌లు పనిచేసే విధానం వల్లే ఇలా జరుగుతోంది. ఈ యాప్‌లు తమ వినియోగదారులు ఫోన్ నంబర్లను ఏ పేరుతో సేవ్ చేసుకుంటారో, ఆ సమాచారాన్ని క్రోడీకరించి ఇతరులకు చూపిస్తాయి. ఉదాహరణకు, ఒకే నంబర్‌ను పది మంది వేర్వేరు పేర్లతో సేవ్ చేసుకుంటే, ఎక్కువ మంది ఏ పేరుతో సేవ్ చేశారో ఆ పేరునే యాప్ చూపిస్తుంది. కొందరు కావాలనే దృష్టిని ఆకర్షించడానికి లేదా సరదా కోసం ఒక నంబర్‌ను ప్రముఖుల పేరుతో సేవ్ చేయవచ్చు. ఈ సమాచారం అప్‌డేట్ అయినప్పుడు, ఆ నంబర్ నుంచి కాల్ వచ్చిన ప్రతిఒక్కరికీ అదే పేరు కనిపిస్తుంది. దీన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు.

'విషింగ్' వలలో పడొద్దు

'మహాత్మా గాంధీ' వంటి ఊహించని, ప్రముఖుల పేర్లు కాలర్ ఐడీలో కనిపించినప్పుడు, కాల్ ఎత్తాలనే ఆసక్తి కలగడం సహజం. ఈ మానవ సహజమైన ఆసక్తిని సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. కాల్ ఎత్తిన వెంటనే, అవతలి వైపు నుంచి మాట్లాడే వ్యక్తి ఏదో ఒక అత్యవసర పరిస్థితిని సృష్టిస్తాడు. దీనినే 'వాయిస్ ఫిషింగ్' లేదా 'విషింగ్' స్కామ్ అంటారు. బ్యాంకు ఖాతా వెరిఫికేషన్, కేవైసీ అప్‌డేట్, పెండింగ్ బిల్లులు, అకౌంట్ బ్లాక్ అవుతుందనో లేదా బహుమతి గెలుచుకున్నారనో చెప్పి నమ్మిస్తారు. ఆ తర్వాత మాటల్లో పెట్టి ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్ లేదా ఇతర బ్యాంకు వివరాలను రాబట్టే ప్రయత్నం చేస్తారు. ఒక్కసారి ఈ వివరాలు చెబితే, బ్యాంకు ఖాతా ఖాళీ అవ్వడం ఖాయం.

కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. లష్కరే టాప్ కమాండర్ హతం



జమ్మూకశ్మీర్‌లోని బద్గాంలో జరిగిన ఎన్‌కౌంటర్
లష్కరే తోయిబా టాప్ కమాండర్ సులేమాన్ షా హతం
యూస్‌మార్గ్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల జాయింట్ ఆపరేషన్
పిర్ పంజాల్ రేంజ్‌లో పలు దాడుల్లో కీలక నిందితుడిగా ఉన్న మూసా
లష్కరే ఉగ్రవాద సంస్థకు ఇది పెద్ద ఎదురుదెబ్బ అని వెల్లడి

న్యూఢిల్లీ,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

జమ్మూకశ్మీర్‌లో భద్రతా బలగాలకు కీలక విజయం లభించింది. సెంట్రల్ కశ్మీర్‌లోని బద్గాం జిల్లాలో మంగళవారం రాత్రి జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా (ఎల్ఈటీ)కి చెందిన ఓ టాప్ కమాండర్ హతమయ్యాడు. హతమైన ఉగ్రవాదిని సులేమాన్ షా అలియాస్ 'మూసా' లేదా 'ఫౌజీ మూసా'గా అధికారులు గుర్తించారు. ఈ ప్రాంతంలో లష్కరే ఉగ్రవాద కార్యకలాపాలకు ఇది గట్టి ఎదురుదెబ్బ అని భద్రతా వర్గాలు విశ్లేషిస్తున్నాయి.బద్గాం జిల్లాలోని ఎగువ ప్రాంతాలైన యూస్‌మార్గ్ పరిధిలోని కోరాగ్ ఏరియాలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భారత సైన్యానికి చెందిన చినార్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీస్, సీఆర్పీఎఫ్ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. యూస్‌మార్గ్‌లోని దూద్‌పత్రి అటవీ ప్రాంతంలో అనుమానాస్పద కదలికలను గమనించిన సైనికులు, వారిని లొంగిపోవాలని హెచ్చరించారు. అయితే, ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో భద్రతా బలగాలు దీటుగా ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో సులేమాన్ షా అక్కడికక్కడే హతమయ్యాడని ఆర్మీ వర్గాలు ధ్రువీకరించాయి.పిర్ పంజాల్ పర్వత శ్రేణుల్లో జరిగిన అనేక ఉగ్రదాడుల్లో మూసా కీలక నిందితుడిగా ఉన్నాడు. ఇతడి కోసం భద్రతా దళాలు చాలా కాలంగా గాలిస్తున్నాయి. గతంలో సెప్టెంబర్ 5న యూస్‌మార్గ్ కొండల్లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్ నుంచి ఇతడు చాకచక్యంగా తప్పించుకున్నాడు. ఆ ఘటనలో అతని సహచరుడు యాసిర్ హతమయ్యాడు. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్న మూసాను ఎట్టకేలకు భద్రతా దళాలు మట్టుబెట్టాయి. ప్రస్తుతం ఆ ప్రాంతాన్ని దళాలు తమ అధీనంలోకి తీసుకుని, పరిసరాల్లో గాలింపు చర్యలను ముమ్మరంగా కొనసాగిస్తున్నాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

తండ్రిపై ప్రేమతో నాలుగేళ్లుగా మృతదేహాన్ని భద్రపరిచిన కూతురు

ముంబైలో మూసివేసిన డే కేర్ సెంటర్‌లో మృతదేహం కలకలం
దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు
విదేశీ కంపెనీ సాయంతో మృతదేహాన్ని భద్రపరిచే ప్రయత్నం
కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కురార్ పోలీసులు

న్యూఢిల్లీ,సెప్టెంబర్30సామాన్యుడి అస్త్రం

ముంబైలోని మలాడ్ ఈస్ట్‌లో మూసి ఉన్న ఒక డే కేర్ సెంటర్ నుంచి వస్తున్న తీవ్ర దుర్వాసన స్థానికులను ఆందోళనకు గురిచేసింది. రోజురోజుకు వాసన భరించలేనిదిగా మారడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. వారి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులకు అక్కడ విస్తుపోయే దృశ్యం కనిపించింది. తాళం వేసి ఉన్న ఆ సెంటర్‌ను తెరిచి చూడగా, లోపల ఒక వ్యక్తి మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభ్యమైంది.పోలీసుల విచారణలో ఈ ఘటన వెనుక ఉన్న వింత కోణం బయటపడింది. మరణించిన వ్యక్తి 2022 జూన్‌లో గుండెపోటుతో చనిపోయినట్లు తేలింది. తండ్రిపై అమితమైన ప్రేమతో ఆయనను దూరం చేసుకోలేకపోయిన ఆయన కూతురు, మృతదేహానికి అంత్యక్రియలు చేయకుండా తన వద్దే ఉంచుకోవాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో మృతదేహాన్ని భద్రపరిచేందుకు (ఫ్రిజర్వ్ చేసేందుకు) ఒక విదేశీ కంపెనీ సహాయం కూడా తీసుకుంది.వాస్తవానికి ఈ భవనం బయట 'డే కేర్ సెంటర్. త్వరలో ప్రారంభం' అనే బోర్డు ఉన్నప్పటికీ, లోపల మాత్రం ఎవరూ ఉండటం లేదు. తండ్రి మరణించినా ఆయన తనతోనే ఉన్నాడనే భావన కోసం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ కేసులో తన తరఫున వాదించడానికి ఆ మహిళ న్యాయవాదులను నియమించుకుంది.

'సర్'పై వివాదం వేళ.. 'ఇండియా' కూటమి 6 కీలక డిమాండ్లు

పాత ఓటర్ల జాబితానే ప్రాతిపదికగా తీసుకోవాలని డిమాండ్
ఓటర్ల జాబితా మార్పుల్లో పూర్తి పారదర్శకత ఉండాలని సూచన
ఓటరు తొలగింపుపై కారణాలు, అప్పీల్ అవకాశం కల్పించాలని డిమాండ్
ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానం అమలు చేయాలన్న 'ఇండియా' కూటమి
ఈసీపై అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలగాలని వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్30,సామాన్యుడి అస్త్రం

ఎన్నికల సంఘం (ఈసీ) వ్యవహరిస్తున్న తీరుపై ఇండియా కూటమి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈసీ వైఖరికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు కూటమి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరు ప్రధాన డిమాండ్లను వెల్లడించారు.భవిష్యత్ ఎన్నికల్లో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (sir=)కు ముందు ఉన్న ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకోవాలని ఇండియా కూటమి కోరింది. ఓటర్ల జాబితాలో జరిగే ప్రతి మార్పుపై పూర్తి పారదర్శకత ఉండాలని చెప్పింది. నియోజకవర్గం, పోలింగ్ బూత్ వారీగా చేర్పులు, తొలగింపులు, సవరణల వివరాలను బహిరంగంగా ఉంచాలని డిమాండ్ చేసింది.ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు కారణాలను తెలియజేయాలని కూటమి కోరింది. అలాంటి నిర్ణయంపై అప్పీల్ చేసుకునేందుకు సమర్థమైన విధానం ఉండాలని పేర్కొంది. పరిపాలనా లోపాలు, తగిన పత్రాలు లేకపోవడం, అవగాహన లేకపోవడం వంటి కారణాలతో అర్హులైన ఓటర్లు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని కోరింది.ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ విధానంలో ఎన్నికలు నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేసింది. యువత, తొలిసారి ఓటు వేయబోయే వారికి సులభంగా ఓటరు నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని కోరింది.ఎన్నికల వ్యవస్థలో సంస్థాగత జవాబుదారీతనం పెరగాలని ఖర్గే అన్నారు. అన్ని రాజకీయ పక్షాలకు విశ్వాసం కలిగించేలా ఎన్నికల సంఘం పనిచేయాలని డిమాండ్ చేశారు.హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో 'ఓట్ల చోరీ' జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించారని ఖర్గే ఆరోపించారు.

రూ.వేలు ఖర్చు పెట్టాల్సిన పని లేదు..

జామపండులో గణనీయ ప్రొటీన్
శాకాహారులకు బఠానీ మంచి ఎంపిక
మినప్పప్పు పోషకాలతో నిండిన ఆహారం
శనగపిండిలో కూడా ప్రొటీన్ మోతాదు ఎక్కువే
గుమ్మడి గింజలు, వేరుశెనగలు పోషక విలువలు కలిగిన ఆహారాలు



ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న కొద్దీ ప్రొటీన్ గురించి చర్చ కూడా ఎక్కువవుతోంది. శరీర ఎదుగుదల, కండరాల బలం, రోజువారీ శక్తి కోసం ప్రొటీన్ కీలకమని వైద్యులు చెబుతున్నారు. అయితే ప్రొటీన్ అంటే చాలామందికి గుడ్లు, చికెన్, చేపలు లేదా ఖరీదైన సప్లిమెంట్లే గుర్తుకొస్తాయి. దీంతో శాకాహారులు తమకు సరిపడా ప్రొటీన్ అందదేమోనని ఆందోళన చెందుతుంటారు. కానీ నిపుణుల అభిప్రాయం మాత్రం భిన్నంగా ఉంది. రోజూ మన ఇళ్లలో వాడే కొన్ని సాధారణ ఆహార పదార్థాల్లోనే మంచి మోతాదులో ప్రొటీన్ దొరుకుతుందని చెబుతున్నారు.పండ్లలో జామపండు ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సినది. సాధారణంగా జామను విటమిన్-సి కోసం తింటారు. కానీ ఇందులో ప్రొటీన్ కూడా గణనీయంగా ఉంటుంది. మార్కెట్‌లో తక్కువ ధరకు దొరికే ఈ పండు పోషకాల పరంగా మాత్రం చాలా విలువైనదిగా భావిస్తారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ సులభంగా తినగలిగే ఆహారం కావడం మరో ప్రత్యేకత.కూరగాయల విషయానికి వస్తే బఠానీ మంచి ప్రొటీన్ మూలంగా గుర్తింపు పొందింది. కూరల్లో, పలావ్‌లలో, స్నాక్స్‌లో తరచూ ఉపయోగించే బఠానీ శరీరానికి ప్రొటీన్‌తో పాటు పీచుపదార్థాన్ని కూడా అందిస్తుంది. అందుకే శాకాహారం తీసుకునేవారు దీన్ని తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు.మన వంటింట్లో ఎప్పుడూ కనిపించే మినప్పప్పు కూడా ప్రొటీన్‌కు మంచి వనరు. ఇడ్లీ, దోశ, వడ వంటి వంటకాల ద్వారా ఇది దాదాపు ప్రతి ఇంట్లో ఆహారంలో చేరుతోంది. శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో మినప్పప్పు కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. శనగపిండిలో కూడా ప్రొటీన్ మోతాదు ఎక్కువగానే ఉంటుంది. పకోడీలు, చిల్లాలు, ఇతర పిండివంటల రూపంలో ఇది చాలా ఇళ్లలో వాడుతుంటారు. రుచితో పాటు పోషక విలువలు కూడా ఉండటంతో శనగపిండిని ఆరోగ్యకరమైన ఆహారంగా పరిగణిస్తారు.ప్రొటీన్ గురించి మాట్లాడేటప్పుడు గుమ్మడి గింజలు, పల్లీలనూ మర్చిపోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడి గింజల్లో ప్రొటీన్‌తో పాటు ఇతర పోషకాలు కూడా సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగలు అయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే ఆహారాల్లో ఒకటిగా గుర్తింపు పొందాయి. వీటిని నేరుగా తినొచ్చు. లేకపోతే ఇతర వంటకాలతో కలిపి తీసుకోవచ్చు.అయితే ఒక్క ఆహారం మీదే ఆధారపడకుండా సమతుల ఆహారం తీసుకోవడం ముఖ్యం. ప్రొటీన్‌తో పాటు విటమిన్లు, ఖనిజాలు, పీచుపదార్థాలు కూడా శరీరానికి అవసరమే. అందుకే రోజువారీ ఆహారంలో వైవిధ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగుతున్నారా?

కెఫిన్ వేగంగా శరీరంలోకి ప్రవేశం
కొందరిలో ఆందోళన పెరిగే అవకాశం
గుండె దడ, చిరాకు లక్షణాలు
మానేయాల్సిన అవసరం లేదని డాక్టర్ల సూచన
అల్పాహారం తర్వాత తాగితే మంచిదని హితవు



ఉదయం నిద్ర లేచిన కాసేపటికే కొందరికి కాఫీ తాగకపోతే రోజు మొదలైనట్లే అనిపించదు. ముఖ్యంగా బ్లాక్ కాఫీ తాగే వాళ్లు రోజురోజుకూ పెరుగుతున్నారు. బరువు తగ్గాలనుకునేవాళ్లు, ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టేవాళ్లు దీన్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అయితే ఖాళీ కడుపుతో బ్లాక్ కాఫీ తాగే అలవాటు కొందరిలో ఆందోళన, గుండె దడ, చిరాకు వంటి సమస్యలను పెంచే అవకాశం ఉందని తాజా పరిశోధనలు చెబుతున్నాయి.

ఎందుకు టెన్షన్?

రాత్రంతా ఏమీ తినకుండా ఉండటం వల్ల ఉదయం కడుపు ఖాళీగా ఉంటుంది. అలాంటి సమయంలో బ్లాక్ కాఫీ తాగితే అందులోని కెఫిన్ చాలా వేగంగా శరీరంలోకి చేరుతుంది. దీంతో మెదడు ఒక్కసారిగా అలర్ట్ అవుతుంది. కొందరిలో ఇది గుండె వేగంగా కొట్టుకోవడం, చేతులు స్వల్పంగా వణకడం, ఏదో తెలియని ఆందోళన కలగడం వంటి లక్షణాలకు కారణమవుతుంది.

అందరికీ ఒకేలా ప్రభావం ఉండదు

ఖాళీ కడుపుతో కాఫీ తాగినా కొంతమందికి ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ ఇప్పటికే ఆందోళన సమస్యలు ఉన్నవాళ్లు, ఒత్తిడి ఎక్కువగా ఎదుర్కొంటున్నవాళ్లు, కెఫిన్ సెన్సిటివిటీ ఉన్నవాళ్లలో ప్రభావం ఎక్కువగా కనిపించే అవకాశం ఉంది. కారణం లేకుండా టెన్షన్ రావడం, చిరాకు పెరగడం, దేనిపైనా దృష్టి నిలవకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే జాగ్రత్త పడాల్సిందే.

నిపుణులు ఏం చెబుతున్నారు?

కాఫీని పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే లేవగానే తాగడం కంటే అల్పాహారం చేసిన తర్వాత తాగడం మంచిదని వివరిస్తున్నారు. ఆకలి లేకపోయినా కనీసం పండు, బిస్కెట్ లేదా తేలికపాటి ఆహారం తీసుకున్న తర్వాత కాఫీ తాగితే కెఫిన్ ప్రభావం ఒక్కసారిగా పెరగకుండా ఉంటుంది. దీంతో ఆందోళన వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది.

కాఫీ మంచిదే.. కానీ..

బ్లాక్ కాఫీ వల్ల ఏకాగ్రత పెరగడం, అలసట తగ్గడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఏ ఆహారమైనా, పానీయమైనా మితంగా తీసుకున్నప్పుడే మంచి ఫలితం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగే అలవాటు వల్ల మీకు అసౌకర్యం కలుగుతోందని అనిపిస్తే సమయాన్ని మార్చుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

ఆహారం గురించి భగవద్గీత ఏం చెబుతోంది?

సాత్విక ఆహార భావన వేదకాలం నాటిది కాదని చెప్పిన దేవదత్ పట్నాయక్
భగవద్గీత 17వ అధ్యాయం ద్వారానే ఈ వర్గీకరణకు ప్రాచుర్యం
సృష్టిలోని త్రిగుణాల సిద్ధాంతాన్ని ఆహారానికి అన్వయించిన గీత
ఈ ఆహార వర్గీకరణకు, చాతుర్వర్ణ వ్యవస్థకు సంబంధం ఉందని విశ్లేషణ
ఆహారం ద్వారా వ్యక్తి ప్రవర్తన, ఆధ్యాత్మికతను గీత ముడిపెట్టిందని వెల్లడి



ప్రస్తుతం యోగా, ఆయుర్వేదం, వెల్నెస్ సంస్కృతిలో విరివిగా ప్రాచుర్యంలో ఉన్న 'సాత్విక ఆహారం' అనే భావన వేదకాలం నాటిది కాదని, దీనిని భగవద్గీత ఆవిష్కరించి, ప్రాచుర్యంలోకి తెచ్చిందని ప్రముఖ పురాణాల విశ్లేషకుడు దేవదత్ పట్నాయక్ ఒక ఆసక్తికరమైన వాదనను ముందుంచారు. 'డెక్కన్ హెరాల్డ్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన ఈ విశ్లేషణ చేశారు. ఆహారాన్ని సాత్విక, రాజస, తామస గుణాలుగా వర్గీకరించే పద్ధతి ప్రాచీన వేద గ్రంథాలలో ప్రముఖంగా కనిపించదని, భగవద్గీతలోని 17వ అధ్యాయంలోనే దీనిని స్పష్టంగా అభివృద్ధి చేశారని ఆయన పేర్కొన్నారు.సృష్టిలోని ప్రాథమిక గుణాలైన సత్వం (స్వచ్ఛత), రజస్సు (చలనం/ఆశ), తమస్సు (జడత్వం/అజ్ఞానం) అనే త్రిగుణాల సిద్ధాంతాన్ని భగవద్గీత తొలిసారిగా 'ఆహారం' (ఆహార్)కు అన్వయించిందని పట్నాయక్ వివరించారు. దీని ద్వారా వ్యక్తి తీసుకునే ఆహారానికి, అతని మానసిక స్థితికి, ప్రవర్తనకు, ఆధ్యాత్మిక స్థాయికి ప్రత్యక్ష సంబంధం ఉందని గీత స్పష్టం చేసిందని తెలిపారు. ఈ వర్గీకరణ ద్వారా ఆహారం కేవలం శరీర పోషణకే కాకుండా, ఆత్మ నియంత్రణకు, ధర్మబద్ధమైన జీవనానికి ఒక సాధనంగా మారింది.

గీతలో ఆహార వర్గీకరణ ఇలా...

భగవద్గీత 17వ అధ్యాయంలోని 8 నుంచి 10వ శ్లోకాల వరకు మూడు రకాల ఆహారాల గురించి విపులంగా వర్ణించారు. సాత్విక ఆహారం: రసవంతమైనవి, కొవ్వుతో కూడినవి, పుష్టినిచ్చేవి, హృదయానికి ఆనందాన్ని కలిగించేవి సాత్విక ఆహారాలు. ఇవి ఆయుష్షు, బలం, ఆరోగ్యం, సుఖం, సంతృప్తిని పెంపొందిస్తాయి. తాజా పండ్లు, కూరగాయలు, పాలు, నెయ్యి వంటివి దీని కిందకు వస్తాయి.

రాజస ఆహారం: చేదు, పులుపు, ఉప్పు, అతి వేడిగా, కారంగా, పాడిగా ఉండే ఆహారాలు రాజసికమైనవి. ఇవి దుఃఖం, వ్యాధి, అశాంతిని కలిగిస్తాయి. అతి మసాలాలు, ప్రేరేపిత పదార్థాలు ఈ కోవలోకి చెందుతాయి.

తామస ఆహారం: చల్లారిన, రుచిలేని, కుళ్ళిన, అపవిత్రమైన ఆహారాన్ని తామసికంగా పరిగణిస్తారు. నిల్వ ఉన్న పదార్థాలు, మాంసాహారం, ఉల్లి, వెల్లుల్లి వంటివి తామస గుణాన్ని పెంచి, వ్యక్తిలో జడత్వం, మందబుద్ధి, అజ్ఞానాన్ని పెంచుతాయి.

వర్ణ వ్యవస్థతో సంబంధం

ఈ ఆహారపు అలవాట్లను, గుణాలను గీత చాతుర్వర్ణ వ్యవస్థతో కూడా ముడిపెట్టిందని పట్నాయక్ తన విశ్లేషణలో తెలిపారు. ఇది పరోక్షంగా సామాజిక, ఆధ్యాత్మిక అంతరాలను బలపరిచేందుకు దోహదపడిందనేది ఆయన వాదన. ఈ విధంగా, భగవద్గీత ఆహారానికి ఒక నైతిక, ఆధ్యాత్మిక చట్రాన్ని అందించిందని పట్నాయక్ తన కథనంలో ముగించారు.

మామిడిపండ్లతో ఈ కాంబినేషన్లు అదుర్స్!



భారత్‌లో పీక్స్ కు చేరిన మామిడి పండ్ల సీజన్
సాధారణ భోజనంలో మామిడి పండ్ల వినియోగంపై పెరుగుతున్న ఆసక్తి
పెరుగన్నంతో మామిడి పండు తెలుగు వారి ఫేవరెట్ కాంబినేషన్
దేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రాచుర్యం పొందిన విభిన్న కాంబినేషన్లు
మామిడిని డెజర్ట్‌గానే కాకుండా భోజనంలోనూ ఆస్వాదిస్తున్న జనం

భారత్‌లో వేసవి కాలం గరిష్ఠ స్థాయికి చేరడంతో, మామిడి పండ్ల సీజన్ కూడా ఊపందుకుంది. ఈ నేపథ్యంలో, మామిడి పండ్లను కేవలం డెజర్ట్‌లు లేదా పానీయాలకే పరిమితం చేయకుండా, రోజువారీ భోజనంలో భాగంగా ఆస్వాదించే సంప్రదాయ పద్ధతులపై మళ్లీ ఆసక్తి పెరుగుతోంది. 'ది హిందూ' కథనం ప్రకారం... దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన కొన్ని ప్రత్యేకమైన కాంబినేషన్లు ఇవే:

పెరుగన్నం – మామిడి పండు: తెలుగు రాష్ట్రాల్లో ఇది చాలా ఇష్టమైన కాంబినేషన్. వేసవిలో భోజనం ముగించడానికి ఇది ఒక అద్భుతమైన ఎంపికని రెస్టారెంట్ నిర్వాహకుడు సంపత్ తుముల పేర్కొన్నారు. కమ్మనైన, రుచికరమైన పెరుగన్నం, మామిడి పండులోని తియ్యదనంతో కలిసి అద్భుతమైన అనుభూతిని ఇస్తుంది.

పప్పు, అన్నం, మామిడి: అసోంలో చాలా కుటుంబాలు మసూర్ పప్పు, ఉడికించిన అన్నం, బంగాళాదుంప మ్యాష్‌తో పాటు తాజా మామిడి పండు ముక్కలను కలిపి తింటాయి. మామిడి పండ్ల సీజన్‌లో ఇది చాలా సులభమైన, రుచికరమైన భోజనం.

ఆమ్రస్ – పూరీ/రోటీ: గుజరాతీ, మహారాష్ట్ర సంప్రదాయాల్లో మామిడి పండ్ల గుజ్జును (ఆమ్రస్) పూరీలతో కలిపి అందిస్తారు. ముఖ్యంగా బోహ్రా కమ్యూనిటీలో, పాలు కలిపిన ఆమ్రస్‌ను ఉదయం అల్పాహారంలో భాగంగా రోటీలు లేదా చపాతీలతో తింటారు.

మ్యాంగో సలాడ్: తరిగిన మామిడి ముక్కల్లో కొద్దిగా ఉప్పు, పచ్చి మిరపకాయలు కలిపి తయారుచేసే స్వీట్ అండ్ సోర్ మ్యాంగో సలాడ్ కూడా మంచి ఆప్షన్. దీన్ని స్నాక్‌గా లేదా డిప్‌గా కూడా ఉపయోగించవచ్చు.

అటుకులు – మామిడి: ఒడిశాలో పాలు, చక్కెరలో నానబెట్టిన అటుకులను (పోహా) మామిడి పండు ముక్కలు, తురిమిన కొబ్బరితో కలిపి అల్పాహారంగా తీసుకుంటారు. ఇది ఎంతో సంప్రదాయ రుచిని అందిస్తుంది.రవ్వ పొంగల్/కేసరి – మామిడి: తీపి రవ్వ పొంగల్ లేదా రవ్వ కేసరిపై మామిడి పండు ముక్కలు వేసుకుని తినడం కూడా ఒక విభిన్నమైన అనుభూతిని ఇస్తుంది. దీని రుచి తప్పకుండా అందరికీ నచ్చుతుంది.ఈ ఉదాహరణలన్నీ భారతీయ వేసవి వంటకాల్లో మామిడి పండుకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి. విస్తృతంగా లభించే ఈ పండును స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా ప్రజలు ఎలా ఆస్వాదిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.

టీచర్ గా ఆదాయం చాలక క్లౌడ్ కిచెన్ తెరిచింది



ట్యూషన్ల ద్వారా నెలకు రూ.9 వేలు మాత్రమే సంపాదించిన టీచర్
స్నేహితుడి సలహాతో రూ.50 వేల పెట్టుబడితో క్లౌడ్ కిచెన్ ప్రారంభం
ప్రస్తుతం నెలకు రూ.1.25 లక్షలకు పైగా ఆదాయం
ఖర్చులన్నీ పోను నెలకు రూ.60,000 వరకు ఆదా

వారణాసికి చెందిన ఓ మహిళా టీచర్ సాధించిన విజయం ఇప్పుడు సోషల్ మీడియాలో ఎంతో స్ఫూర్తినిస్తోంది. ట్యూషన్లు చెబుతూ నెలకు కేవలం రూ.9 వేలు సంపాదించే ఆమె, ఇప్పుడు క్లౌడ్ కిచెన్ వ్యాపారంతో నెలకు రూ.1.25 లక్షలకు పైగా టర్నోవర్ సాధిస్తున్నారు. అన్ని ఖర్చులు పోగా నెలకు సుమారు రూ.60,000 ఆదా చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.వారణాసిలో సొంతంగా జీవిస్తున్న ఈ మహిళ, రోజుకు నాలుగు నుంచి ఐదు గంటలు ట్యూషన్లు చెప్పినా వచ్చే డబ్బు ఇంటి అద్దె, ఇతర ఖర్చులకు సరిపోయేది కాదు. ఆర్థిక ఇబ్బందులతో కొన్నిసార్లు తండ్రి సహాయం తీసుకునేవారని ఆమె స్నేహితుడు అంకిత్ పాండే సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ క్రమంలోనే అంకిత్ ఆమెకు ఓ విలువైన సలహా ఇచ్చారు. "సమయాన్ని అమ్మి డబ్బు సంపాదించడం ఆపి, నీ వంట నైపుణ్యాన్ని వ్యాపారంగా మార్చుకో" అని ప్రోత్సహించారు.స్నేహితుడి సలహాతో ఆమె తన దగ్గరున్న రూ.30 వేలు, అంకిత్ ఇచ్చిన రూ.20 వేలతో కలిపి మొత్తం రూ.50 వేల పెట్టుబడితో క్లౌడ్ కిచెన్ ప్రారంభించారు. జొమాటో, స్విగ్గీ వంటి యాప్‌లలో వ్యాపారాన్ని నమోదు చేశారు. మొదట్లో ఒక్క ఆర్డర్ కూడా రాని రోజులున్నా పట్టు వదలకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించడంపైనే దృష్టి పెట్టారు. క్రమంగా రుచి, సరైన ధరల వల్ల కస్టమర్ల నుంచి మంచి స్పందన వచ్చింది.ప్రస్తుతం ఆమె రోజుకు 15-20 ఆర్డర్లు అందుకుంటున్నారు. వ్యాపారం పెరగడంతో ఓ చెఫ్‌ను కూడా నియమించుకున్నారు.

అక్టోబర్ 30న 'క్రేజీ కల్యాణం'..

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తెలుగు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం' విడుదల తేదీ ఖరారైంది. బద్రప్ప గజులా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ ఆరో సినిమాస్ బుధవారం ప్రకటించింది. ఈ సందర్భంగా సినిమాలోని రెండో పాట 'అలసెంద్రవంకోలే ఉన్నావే పిల్ల' ప్రోమోను విడుదల చేసింది.ఇటీవల విడుదలైన ఈ సినిమా టీజర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. కీర్తి పాత్రలో అనుపమ పరమేశ్వరన్ కనిపించనుండగా, ఆమె తండ్రి పాత్రను డాక్టర్ నరేశ్ పోషించారు. కూతురి పెళ్లిని ఘనంగా చేయాలని ఆశపడే తండ్రి చుట్టూ టీజర్‌లోని కథ సాగుతుంది. కూతురికి ఎంత బంగారం కావాలన్నా కొనిస్తానని, నచ్చినన్ని చీరలు తీసుకోవచ్చని, స్నేహితులందరినీ పెళ్లికి పిలవొచ్చని ఆయన చెబుతారు.తన కూతురికి మంచి సంబంధం చూడాలనే ప్రయత్నంలో సోదరుడితోనే ఆయన గొడవకు దిగుతారు. అయితే కీర్తికి మాత్రం తనదైన ఆలోచనలు ఉంటాయి. తన తండ్రిలాగే తాను కూడా మొండిదాన్నేనని అమ్మమ్మతో చెప్పే సన్నివేశం టీజర్‌లో నవ్వులు పూయిస్తుంది. దేవుడిని ప్రార్థిస్తూ తన పెద్ద అల్లుడి కంటే పేదవాడైన మరో అల్లుడు తన సోదరుడికి దొరకాలని నరేశ్ కోరుకునే సన్నివేశం కూడా వినోదాన్ని పంచుతుంది. చివర్లో కీర్తి ఓ వ్యక్తిపై ఎండుమిరపకాయలు విసరడం, ఆమెను పెళ్లి చేసుకునేవాడి పని అయిపోయినట్టేనని అతడు అనడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.



'ది వాన్' సినిమా ప్రదర్శనలో ఛఠ్ పూజ సందడి



బాలీవుడ్ నటులు సిద్ధార్థ్ మల్హోత్రా, తమన్నా భాటియా ప్రధాన పాత్రల్లో నటించిన 'ది వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' చిత్రం ప్రదర్శితమవుతున్న థియేటర్లలో ప్రస్తుతం ఒక అరుదైన, ఆసక్తికరమైన దృశ్యం ఆవిష్కృతమవుతోంది. ముఖ్యంగా బీహార్, దాని పరిసర ప్రాంతాల్లోని ప్రేక్షకులు సినిమా హాళ్లను ఛఠ్ పూజ వేడుకలకు వేదికలుగా మార్చేస్తున్నారు. ఈ చిత్రంలో బీహార్ ప్రజల అతిపెద్ద పండుగైన ఛఠ్ పూజ నేపథ్యంలో కొన్ని కీలక సన్నివేశాలను తెరకెక్కించారు. అంతేకాకుండా, 'బీహార్ కోకిల'గా ప్రసిద్ధి చెందిన దివంగత గాయని శారదా సిన్హా ఆలపించిన సుప్రసిద్ధ 'ఛఠీ మైయా' భక్తిగీతాన్ని ఈ సినిమాలో చేర్చారు. థియేటర్లలో ఈ పాట వస్తున్న సమయంలో ప్రేక్షకులు, ముఖ్యంగా మహిళలు భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు.ప్రేక్షకులు తమ ఇళ్ల నుంచి 'తేకువా' అనే సంప్రదాయ పిండివంటను ప్రసాదంగా తీసుకువచ్చి, ఆ పాట ప్రసారమవుతున్న సమయంలో తోటి ప్రేక్షకులకు పంపిణీ చేస్తున్నారు.

ఓటీటీకి మృణాల్ ఠాకూర్ 'పూజా మేరీ జాన్'




ఓటీటీ ప్లాట్ ఫామ్స్ పై ఒక వైపున క్రైమ్ థ్రిల్లర్ జోనర్ కి సంబంధించిన కథలు దూసుకుపోతుంటే, మరో వైపున కోర్టు రూమ్ డ్రామాలు తమ జోరును కొనసాగిస్తున్నాయి. క్రైమ్ ను .. సస్పెన్స్ ను టచ్ చేస్తూ కోర్టు రూమ్ డ్రామాలు ఉండటం ఈ కాన్సెప్ట్ లకు కలిసొస్తుంది. బలమైన కథ .. కథనం కలిగిన కంటెంట్ కి ప్రేక్షకుల నుంచి విశేషమైన ఆదరణ లభిస్తోంది. నిడివి ఎక్కువగా ఉన్నప్పటికీ వాళ్లు ఈ తరహా కంటెంట్ పట్ల ఆసక్తిని కనబరుస్తున్నారు. స్త్రీ ప్రధానమైన పాత్రలతో ఈ తరహా కంటెంట్ రూపొందుతుండటం ప్రత్యేకంగా కనిపిస్తోంది.

మొత్తం చిత్ర పరిశ్రమను నిందించకూడదు



సినిమాల్లో కొందరు హీరోయిన్లను అభ్యంతరకరంగా చూపించడానికి మొత్తం చిత్ర పరిశ్రమను నిందించడం సరికాదని, అది ఆయా చిత్రాల దర్శకుడు లేదా టీమ్ ఆలోచనా విధానంపై ఆధారపడి ఉంటుందని ప్రముఖ నటి అమలా పాల్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని, మహిళా ప్రాధాన్య చిత్రాలు ఎక్కువగా వస్తుండటం శుభపరిణామమని ఆమె పేర్కొన్నారు.కొచ్చిలో జరిగిన 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2026'లో అమలా పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాది సినిమాల్లో హీరోయిన్ల పాత్రల చిత్రీకరణపై వస్తున్న విమర్శలపై స్పందించారు. "ప్రతి పరిశ్రమ నుంచి మంచి మహిళా ప్రాధాన్య చిత్రాలు వస్తున్నాయి.

'మ్యాంగో పచ్చ' (జియో హాట్ స్టార్) మూవీ రివ్యూ!



కన్నడలో కిచ్చా సుదీప్ ఫ్యామిలీ నుంచి మరో హీరో ఇప్పుడు ఎంట్రీ ఇచ్చాడు. కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా రూపొందిన ఆ సినిమా పేరే 'మ్యాంగో పచ్చ'. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో నిర్మితమైన ఈ సినిమాకి వివేక దర్శకత్వం వహించాడు. కాజల్ కుందర్ కథానాయికగా నటించిన ఈ సినిమా, జూన్ 5వ తేదీన థియేటర్లకు వచ్చింది. ఈ నెల 25వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్' లో స్ట్రీమింగ్ అవుతోంది. కన్నడతో పాటు, తెలుగు .. తమిళ .. మలయాళ .. హిందీ భాషల్లో అందుబాటులోకి వచ్చింది. మైసూర్ లో మాదక ద్రవ్యాలకు సంబంధించిన అడ్డాగా 'మహేందర్' సామ్రాజ్యం ఉంటుంది. పద్మ భర్త ఆయన దగ్గర పనిచేస్తుంటాడు.. వాళ్లకి ముగ్గురు పిల్లలు ఉంటారు. వాళ్లలో పెద్దవాడు 'నాగప్ప' .. రెండోవాడు 'ప్రశాంత్' .. మూడోవాడు 'శ్యామ్'. తండ్రి చనిపోవడంతో అతని స్థానంలో మహేందర్ దగ్గర నాగప్ప పనిచేస్తూ ఉంటాడు. ప్రశాంత్ లోని ధైర్యసాహసాలు .. అతని తెగింపు గురించి మహేందర్ కి తెలుసు. అందువలన ఈ అక్రమ వ్యాపారంలోకి అతనిని దింపితే బాగుంటుందని నాగప్పను మహేంద్ర ఒత్తిడి చేస్తాడు.ప్రశాంత్ డీవీడీ షాప్ నడుపుతూ .. పైరసీ కేసెట్లు అమ్ముతూ వెళుతుంటాడు. అతను 'సుజీ' అనే యువతిని లవ్ చేస్తూ ఉంటాడు. ఆమెనే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటాడు. మహేందర్ – నాగప్ప గంజాయిని పండించడంలో .. సప్లై చేసే విషయంలోను ప్రశాంత్ ను ఒప్పిస్తారు. ప్రశాంత్ దగ్గరే శ్యామ్ కూడా పనిచేస్తూ ఉంటాడు. గంజాయి వ్యాపారంలో ప్రశాంత్ చాలా వేగంగా దూసుకుపోతాడు. నమ్మకమైన కుర్రాళ్లను పనిలో పెట్టుకుని, గంజాయి వ్యాపారాన్ని నగరంలో విస్తరింపజేస్తాడు.ఒక వైపున నాగప్ప రాజకీయాలలో ఎదగడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు. మరో వైపున మహేందర్ ప్రమేయం లేకుండా ప్రశాంత్ సొంతంగా దందాను మొదలుపెడతాడు. అందరూ అతనిని 'మ్యాంగో పచ్చ' అనే పేరుతో పిలుస్తుంటారు.

షూటింగ్ స్పాట్‌కు ఆటోలో వచ్చిన రజనీకాంత్



సూపర్ స్టార్ రజనీకాంత్ మరోసారి తన నిరాడంబరతను చాటుకుని అందరినీ ఆశ్చర్యపరిచాడు. ప్రస్తుతం తాను నటిస్తున్న 'ధర్మన్' చిత్ర షూటింగ్ నిమిత్తం మైసూర్‌లో ఉన్న ఆయన, సెట్‌కు ఏకంగా ఆటో రిక్షాలో చేరుకున్నాడు. ఈ అనూహ్య దృశ్యాన్ని చూసి అక్కడున్న అభిమానులు, చిత్ర బృందం ఒక్కసారిగా ఆశ్చర్యానికి లోనయ్యారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.మైసూర్‌లో జరుగుతున్న 'ధర్మన్' సినిమా షూటింగ్ లొకేషన్‌కు రజనీకాంత్ ఆటోలో రావడం విశేషం. మెరూన్ రంగు చొక్కా, పంచె కట్టుకుని ఆటో దిగిన ఆయన, తన కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు వినమ్రంగా చేతులు జోడించి నమస్కరించాడు. అందరికీ అభివాదం చేస్తూ సెట్‌లోకి వెళ్లాడు. గేటు మూసివేస్తున్న సమయంలోనూ, బయట 'తలైవా' అంటూ నినాదాలు చేస్తున్న అభిమానుల కోసం ఆయన మరోసారి బయటకు వచ్చి వారిని పలకరించడం అందరినీ ఆకట్టుకుంది.అశ్వత్ మరిముత్తు దర్శకత్వంలో 'ధర్మన్' చిత్రం రూపొందుతోంది. కమల్ హాసన్‌కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, టర్మరిక్ మీడియా సంస్థలు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇందులో రజనీకాంత్ వైద్యుడి పాత్రలో నటిస్తుండగా, సిమ్రాన్, రాశీ ఖన్నా, యోగి బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇటీవలే మైసూరులో ఈ సినిమా మూడో షెడ్యూల్ చిత్రీకరణ పూర్తయింది. ఈ ఘటనతో సూపర్ స్టార్ సింప్లిసిటీపై నెటిజన్లు ప్రశంసలు వర్షం కురిపిస్తున్నారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.